నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 6-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:54 పేజీలు:6 వెల: రూ.1/-

పార్టీలకు అతీతంగా డబుల్ ఇండ్ల పంపిణీ: మంత్రి తలసాని

మేడ్చల్, అక్టోబర్ 5: పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. పార్టీలకు అతీతంగా ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా కొర్రెములలో 720 మంది లబ్ధిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డబుల్ బెడ్‌రూం ఇడ్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రూ.10 వేల కోట్ల వ్యయంతో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించామన్నారు.అంతకుముందు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 200 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను మంత్రి తలసాని అ1ందజేశారు. కులవృత్తుల వారికి అండగా నిలుస్తున్న బీసీ బంధు ఇస్తున్న ఒకేఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. బీసీలకు అన్నివిధాలుగా అండగా నిలుస్తున్న కేసీఆర్ సర్కార్‌కు మద్దతు పలకాలని కోరారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జపాన్‌లో భారీ భూకంపం.. సునామి హెచ్చరికలు జారీ

టోక్యో అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జపాన్ లో భారీ భూకంపం సంభవించింది. గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈస్ట్ కోస్ట్ ఏరియాలోని ఇజూ ఐస్‌ల్యాండ్స్‌లో సముద్రంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.6గా నమోదైనట్లు తెలిపారు.మరోవైపు సముద్రంలో భారీ భూకంపం నేపథ్యంలో అధికారులు సునామి హెచ్చరికలు జారీ చేశారు. సముద్ర తీరంలో భారీగా అలలు ఎగసిపడే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సముద్రం వద్దకు వెళ్లొద్దని సూచించారు.

మహిళా సాధికారతకు సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్5 : మహిళా సాధికారత కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేటలో మహిళలకు 500 కుట్టు మిషన్లను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్నదని అన్నారు. వారికి అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు.

మహిళలకు ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి, వ్యాపార రంగంలో రాణించేలా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా నియోజకవర్గంలో 3500 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, ఉచితంగా కుట్టు మిషన్లను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

మళ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఓట్ల సమయం రాగానే ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు మాయమాటలు చెబుతున్నారని అన్నారు. వారి మాటలను మహిళలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): సీఎం కేసీఆర్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని తొర్రూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

గుర్తూరులో ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మాణానికి శంకుస్థాపన, గుర్తూరు ? ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన, గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాగునీరు, సాగునీరు సమృద్ధిగా అందజేశాం. వాగులు, వంకలపై చెక్ డ్యాములు కట్టి నీటిని వృథా పోకుండా ఆపి భూగర్భ జలాలను పెంచామని పేర్కొన్నారు.

రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణమాఫీ, రైతు వేదికలు, రైతు కల్లాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి ఎకరాకు సాగునీరు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, తారు రోడ్లు, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. మిగతా ప్రభుత్వాలకు, కేసీఆర్ ప్రభుత్వానికి తేడాను విశ్లేషించుకోవాలని సూచించారు. మనకు మేలు చేస్తున్న వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 80 ఏండ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు

హైదరాబాద్ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 80 ఏండ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలపై సమీక్ష కోసం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇతర కమిషనర్లతో కలిసి హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. 2022-23 ఏడాదిలో 22 లక్షలకు పైగా ఓట్లను పరిశీలించి తొలగించినట్లు తెలిపారు. ఏకపక్షంగా ఓట్లను తొలగించలేదని స్పష్టం చేశారు. ఫామ్ అందిన తర్వాతే ఓట్లను తొలగించినట్లు పేర్కొన్నారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. 18 నుంచి 19 ఏండ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 35,356 ఉండగా, ఒక్కో పోలింగ్ స్టేషన్లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు.

నేటి కందం- నేటికి అందం

తం॥ భారత శిక్షాస్మృతిగా
తొలుగ వెలయించబడిన తొమ్మిదవమే
పారితమై, తానవమే
వేరాంధెను దేశమందు ప్రియతమమగుచున్!!

(అక్టోబర్ 6 భారత శిక్షాస్మృతి Indian Penal Code (IPC) అమలులోనికి వచ్చిన రోజు..)

-రాధశ్రీ
సెల్:9494481210

సముజ్జీలతో పోటీ.. రాజకీయ మరుగుజ్జుల్లతో కాదు.. తేల్చిచెప్పిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 5: ఎన్నికల్లో పోటీ అంటే సముజ్జీలతో ఉంటది.. రాజకీయ మరగుజ్జుగాళ్లతో కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తేల్చిచెప్పారు. కేసీఆర్ ముందట వీళ్లు రాజకీయ మరగుజ్జులు, పిగ్మీలు. వీళ్లు పెద్ద సిపాయిలట.. వీళ్లు రాష్ట్రాన్ని నడుపుతారట.. మనం చూడల్నాట అని ప్రతిపక్షాలపై కేటీఆర్ మండిపడ్డారు. వికారాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఒకప్పుడు డిగ్రీ కాలేజీ కోసం యుద్ధం చేసిన వికారాబాద్‌లో ఈ రోజు మెడికల్ కాలేజీ వచ్చిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. మన పిల్లలు వికారాబాద్‌లోనే డాక్టర్లు అయ్యే అద్భుతమైన సౌలత్ వచ్చింది. వికారాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేసుకుని ఎన్నో దశాబ్దాల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఇప్పుడు మీ దగ్గరరకు వచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు.

పోటీ కచ్చితంగా పార్టీలు, సిద్ధాంతాల మధ్యనే..

ప్రజల కళ్ల ముందు ఉంటే ఎమ్మెల్యేను ఎవరూ వదులుకోరు.. హైదరాబాద్‌లో ఉండే ఎమ్మెల్యేను కోరుకోరు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ పోటీ వ్యక్తుల మధ్య కాదు.. పార్టీల మధ్యన. బీఆర్ఎస్ అభ్యర్థిగా మెతుకు ఆనంద్ వస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులెవరో తెలియదు. పోటీ కచ్చితంగా పార్టీలు, సిద్ధాంతాల మధ్యనే. ఎవరి వల్ల రాష్ట్రానికి మేలు అయితదో ఆలోచన జరగాల్సిన అవసరం ఉంది. ఇది ఉప ఎన్నిక అయితేనేమో వ్యక్తుల మధ్య పోటీ. ఇది ఉప ఎన్నిక కాదు.. సార్వత్రిక ఎన్నిక. ప్రభుత్వాన్ని ఎన్నుకునే ఎన్నిక. ఎవరు మన ముఖ్యమంత్రి కావాలి. ఎవరు ముఖ్యమంత్రి అయితే రైతులు బాగుంటారు, పేద మహిళలు బాగుంటారు. మన విద్యావిధానం బాగుంటుంది. ఇవన్నీ ఆలోచించి ఓటేయాల్సిన సందర్భం ఇది. ఆషామాషీగా ఓటేసే సందర్భం కాదు ఇది. ఎన్నికలు రాగానే మనోళ్లు ఆగమైతరు. ఎన్నికలు వచ్చిన వెంటనే సంక్రాంతికి గంగిరెద్దులు వాళ్లు వచ్చినట్లు కాంగ్రెసోళ్లు, బీజేపోళ్లు దిగుతారు. ఊదరగొట్టే ఉపన్యాసాలతో మీరు ఏది అడిగితే అది ఇస్తామని ఓటేయండి అని చెబుతారు. ఆకాశంలో ఉన్న చందమామను తీసుకొచ్చి వికారాబాద్‌లోనే, అనంతగిరి గుట్ట మీదనే కట్టేస్తామని చెబుతారు. ఆగం కాకండి.. ఆలోచించండి అని మంత్రి సూచించారు. మంత్రులు చేయలేని పనులను ఎమ్మెల్యే ఆనంద్ చేసి చూపించాడు. మెతుకు ఆనంద్‌ను 30 వేల మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు.

కేసీఆర్ ముందట వీళ్లు రాజకీయ మరగుజ్జులు

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామని ఆ రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. అక్కడ ఏదో పొడిచినట్టు.. ఇక్కడ ఏదో డ్రామాలు ఆడుతున్నారు. ఒక వైపేమో చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ ఉన్నారు. ఇంకో వైపేమో రాజీనామా చేయమంటే పారిపోయిన సన్నాసి కిషన్ రెడ్డి, ఇంకోదిక్కు ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ, థర్డ్ రేటు వెధవ రేవంత్ రెడ్డి ఉన్నాడు. వీల్లు మనకు పోటీనా.. పోటీ అంటే సముజ్జీలతో ఉంటది. రాజకీయ మరగుజ్జుగాళ్లతో కాదు.. కేసీఆర్ ముందట వీళ్లు రాజకీయ మరగుజ్జులు, పిగ్మీలు. వీళ్లు పెద్ద సిపాయిలట.. వీళ్లు రాష్ట్రాన్ని నడుపుతారట.. మనం చూడల్నాట అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణ

మీరంత మగాళ్లయితే, సిపాయిలైతే మిగాతా రాష్ట్రాల్లో తెలంగాణ సాధించిన ఫలితాలను మీరు ఎందుకు సాధించడం లేదని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ తలసరి ఆదాయం భారతదేశంలో టాప్.. ఇది నేను చెప్పడం లేదు. మోదీ సంస్థ ఆర్‌బీఐ చెప్తున్నది. 3 లక్షల 17 వేలతో దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా చెప్పొచ్చు. మరి మీరు ఏం పీకారు. 27 రాష్ట్రాల్లో ఉన్నారు కదా..? ఎందుకు అయితలేదు.. నాయకత్వం లేక, తెలివిలేక. గుజరాత్‌లోనే ఏం చేయలేదు.. ఇక్కడ ఏం చేస్తరు. 75 ఏండ్లలో ఎవరన్న, ఏ ముఖ్యమంత్రి అయిన ఆలోచన చేసిండ్రా మంచినీళ్లు ఇవ్వాలని. ఇవాళ కేసీఆర్ మంచినీటి యుద్ధాలు ఆపారు. ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చి ఆడబిడ్డల కష్టాలు తీర్చారు కేసీఆర్. అలాంటి వ్యక్తిని పట్టుకొని.. రాక్షసానందం, పైశాచిక ఆనందం కోసం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి నోటికొచ్చినట్లు బూతులు తిట్టడం తప్ప.. మీరు చేసింది ఏంది..? ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి ఈ రెండు పార్టీలు చేసిందేమో లేదని కేటీఆర్ మండిపడ్డారు.

సీఎం కేసీఆర్ పాలనలో పర్యాటక రంగానికి స్వర్ణ యుగం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 5:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ పర్యాటక రంగం స్వర్ణ యుగంగా మారింది. రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలున్నాయి. ఆదిమానవుడి కాలం నుంచి ఎన్నో చారిత్రక, పురావస్తు, సాంస్కృతిక, వారసత్వ ఆధారాలు ఉన్నాయని ఎక్సైజ్, పర్యాటక శాఖ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పర్యాటక శాఖ , క్రీడా శాఖ, వారసత్వ శాఖలకు సంబంధించి పలు అభివృధి పనులకు వర్చువాల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు తెలంగాణ ప్రాంతంలో ఉన్న పర్యాటక సాంస్కృతిక చారిత్రక వారసత్వ సంపదల పట్ల నిర్లక్ష్యం వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృషి వల్ల వరల్డ్ బెస్ట్ టూరిజం విలేజ్‌గా భూదాన్ పోచంపల్లి గ్రామం ఎంపికైంది.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇరిగేషన్, వ్యవసాయ, పారిశ్రామిక, పర్యాటక, సంక్షేమం అభివృద్ధికీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఎంతో చారిత్రక వారసత్వ నేపథ్యం ఉన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేటకు సమీపంలో ఉన్న ముదుమాల్‌కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ పై రోప్ వే ను 50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నాం. సీఎం కేసీఆర్ క్రీడలకు పెద్దపీట వేశా రు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు 17 గ్రామాలలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను నిర్మించారని ఆయన చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.

ప్రజలు ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 5: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి.. అమలు చేస్తున్న సంక్షేమంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రజల బాగోగులను పట్టించుకుంటున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. గురువారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో 28 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

అలాగే పెబ్బేరులో 162, గుమ్మడంలో 100 మందికి డబుల్ ఇండ్లు, జర్నలిస్టులకు నివేశన స్థలాల పట్టాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులు వేస్తున్నారని తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో ఊహించని అభివృద్ధి జరిగింది, మళ్లీ గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రగతి మెరిసేలా చేస్తామన్నారు. ఇప్పటికే పల్లె, పట్నం రూపురేఖలు మారిపోయాయని తెలిపారు.

ఐదేండ్లలో వనవర్తిని అన్ని రంగాల్లో ముందుంచిన ఘనత తనకే దక్కుతుందన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు ఎత్తిపోతల పథకంతో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవం, మిషన్ భగీరథతో తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

దళిత, బీసీ, మైనార్టీ బంధుతో చేతివృత్తులు, స్వయం ఉపాధిని ప్రోత్సహించినట్లు వివరించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ మాయమాటలు చెప్పేందుకు గ్రామాలు, పట్టణాలకు ప్రతిపక్షాల నాయకులు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మీడియా స్వేచ్ఛను హరిస్తే...ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే

ఐజేయూ, టీయూడబ్ల్యూజే సభలో వక్తల ఆందోళన

హైదరాబాద్, అక్టోబర్ 5:పాలకులు మీడియా స్వేచ్ఛను హరించడమంటే, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను గర్హిస్తూ హైదరాబాదులో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టీయూడబ్ల్యూజే దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ సర్కిల్ లో ఐజేయూ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించారు. కేంద్రంలో ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ మీడియా మీద, పౌర సంస్థల మీద ఉక్కుపాదం మోపడం సహించారనిదన్నారు.

న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై, అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులు జరిపిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు. ఎందుకు సోదాలు జరుపుతున్నారో, ఎందుకు అరెస్టులు చేస్తున్నారో తెలపకుండా చీకటి రోజులను గుర్తు చేసే విధంగా ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వ్యవహరించారని వారు ఆరోపించారు. కఠినమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్తున్న పోలీసులు ముందుగా ఎఫ్ఐఆర్ ఎందుకు దాఖలు చేయడం లేదో చెప్పడం లేదని ఆరోపించారు. చైనా పెట్టుబడులను బూచిగా చూపి ప్రజాస్వామ్యాన్ని హరించాలని చూస్తున్నారని ఆరోపించారు.

కారణం చెప్పకుండా అరెస్టు చేయడం ప్రాథమిక హక్కుకు భంగం కలిగించడమేనని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే.సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ హయాంలో 1975లో ప్రకటిత ఎమర్జెన్సీ అమలు కాగా నేడు నరేంద్ర మోడీ పాలనలో అప్రకటి ఎమర్జెన్సీని అమలు చేస్తూ ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న నిర్బంధకాండ ప్రమాదకర పరిస్థితులను సూచిస్తోందని వ్యాఖ్యానించారు.

స్వేచ్ఛ లేని బతుకు అర్థరహితమని, దాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు.సుప్రసిద్ధ పాత్రికేయుడు కె రామచంద్రమూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కే. శ్రీనివాస్ లు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వాతంత్ర్యంపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించడానికి జర్నలిస్టులంతా సమైక్య పోరాటం సాగించాల్సిన అవసరం ఆసన్నమైందని చెప్పారు.

నగరంలో గర్జించిన జర్నలిస్టులు

-ఐజేయూ, టీయూడబ్ల్యూజే
-ప్రదర్శన గ్రాండ్ సక్సెస్

హైదరాబాద్, అక్టోబర్ 5:మీడియా సంస్థలు, జర్నలిస్టులపై కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదాన్ని నిరసిస్తూ, గురువారం నాడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జర్నలిస్టులు గర్జించారు. మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబర్దార్, ఢిల్లీ పోలీసుల వైఖరిని ఖండిస్తున్నాం, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుదాం, రాజ్యాంగ హక్కులను గౌరవిద్దాం అంటూ జర్నలిస్టులు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ), తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే)ల నేతృత్వంలో, హెచ్.యూ.జే, హైదరాబాద్ ప్రెస్ క్లబ్, నెట్వర్క్ ఆఫ్ ఉమెన్ ఇన్ మీడియా ఇండియా, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్యతరహా పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ ల భాగస్వామ్యంతో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుంది. ఆయా ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ ఆందోళన కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించాయి. అనంతరం ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అంబెడ్కర్ విగ్రహం వద్ద సభ జరిగింది. ఈ ప్రదర్శన, సమావేశంలో సుప్రీం కోర్టు మాజీ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ చంద్రకుమార్, ఐఏఎస్ మాజీ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్లు జి.హరగోపాల్, కోదండరాం, పి.ఎల్.విశ్వేశర్ రావు, పద్మజషా, ఖాసీం, సీనియర్ సంపాదకులు కే.రామచంద్ర మూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావు, సియాసత్ సంపాదకులు అమీర్ అలీ ఖాన్, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, వీక్షణం వేణు, పాశం యాదగిరి, తోట భవనారాయణ, రహ్మాన్, ప్రముఖ రచయిత, గాయకులు జయరాజ్, సామాజిక నిపుణులు రమా మేల్కొటే, సజయ, ఉమెన్ అండ్ ట్రాన్స్ జెండర్ జేఏసీ బాధ్యురాలు సంధ్య, ఓ.పి.డి.ఆర్ బాధ్యురాలు జయ వింధ్యాల, ఎన్.డబ్ల్యూ.ఎం.ఐ బాధ్యురాలు వనజ, సామాజిక కార్యకర్త జస్విన్ జైరత్, మానవ హక్కుల వేదిక బాధ్యులు జీవన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కే.విరాహత్ అలీ, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఐజేయూ నాయకులు ఎం.ఏ.మాజీద్, కల్లూరి సత్యనారాయణ, డి.కృష్ణారెడ్డి, హెచ్.యూ.జె అధ్యక్ష, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, షౌకత్, టీయుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు ఏ.రాజేష్, బి.కిరణ్, మల్లయ్య, యం.వెంకట్ రెడ్డి, చిన్న, మధ్యతరహా పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, హరి, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.బాల్ రాజ్, న్యూడెమోక్రసీ బాధ్యుడు గోవర్ధన్ లతో పాటు 300 మంది జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిని బట్టి జనాలను వర్గాలుగా విభజన..!

ఉద్యోగ, ఉపాధి విధుల ఆధారంగా ప్రజలను పలు రకాలైన కలర్-కాలర్డ్ వర్గాలుగా వర్గీకరిస్తారు. వీటిలో వ్యక్తులు చేసే పని స్వభావాన్ని బట్టి బ్లూ-కాలర్, వైట్-కాలర్ అనబడే ముఖ్యమైన వర్గాలుగా ప్రజలను విభజిస్తారు.

బ్లూ-కాలర్ వర్గం(అసంఘటిత, స్వల్ప ఆదాయ శ్రామిక, కార్మిక వర్గాలు):

అసంఘటిత, కార్మిక, శ్రామిక వర్గ ప్రజల్లో మాన్యువల్ లేబర్గ, రోజు కూలీలు, వ్యవసాయ శ్రామికులు, మాన్యుఫాక్చరింగ్ రంగంలో కార్మికులు, భవన నిర్మాణ రంగ శ్రమజీవులు, మైనిమగ్ రంగ శ్రామికులు లాంటి వర్గాలను బ్లూ-కాలర్ వర్కర్స్గా పిలుస్తారు. ఈ బ్లూ-కాలర్ వర్గ జీవులు శారీరక శ్రమ చేయడం, యంత్రాల రిపేర్లు చేసే మెకానిక్స్/సహాయ సిబ్బంది, జంతువుల పెంపకం/పోషణకు నియమించబడే పేదలు, వెల్డర్లు, ఎలక్ట్రీషియన్లు, పవర్ ప్లాంట్ ఆపరేటర్లు, డ్రైవర్లు, పరిశ్రమల్లో యంత్ర ఆపరేటర్లు, గనుల్లో కూలీలు, టైర్లు/ట్యూబుల రిపేరర్లు, దినసరి/గంటలను బట్టి పనులు చేసే కూలీలు, మట్టి పనులు చేసే వారు, ఇటుక బట్టీల్లో పని చేసే శ్రమ జీవులు, కేబుల్ ఇన్స్టలేషన్ చేసే వారు, ఇంటి/బయట పని చేసే మనుషులు, బట్టలు ఉతికే వారు, క్షవరం చేసే వారు, స్వల్ప ధనానికి హార్డ్ పనులు చేసే జనులు, తవ్వకాలను చేసే వారు, వీధుల వెంట అమ్మకాలు చేసుకునే జనులు, మునిసిపల్ కార్మికులు, పారిశుద్ధ్య సిబ్బంది మొదలగు వర్గాల బడుగులు వస్తారు. ఈ వర్గపు శ్రామికులకు కళాశాల విద్యకు దూరంగా, నైపుణ్యాల కొరత లేదా వారు చేసే పనుల్లో నేర్చుకున్న నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఆదాయం పొందుతారు. ఈ వర్గపు శ్రమజీవులు బ్లూ జీన్స్ లేదా డార్క్ కలర్ యూనిఫామ్స్ ధరించి పనులకు వెళతారు. సాధారణంగా సామాజికంగా వెనుక బడిన వర్గాల పేదలు ఈ వర్గంలో అధికంగా ఉంటారు. ఈ వర్గపు శ్రమ జీవులు ఉపాధి అభద్రత వలయంలో అతి చవకగా తమ శ్రమను అమ్ముకుంటారు. వీరు కూలీ లేదా ఉపాధికి డబ్బులను పొందుతారు. శ్రమను నమ్మిన పేదల బ్లూ-కాలర్ ఉపాధులకు కొరత ఉండదు. వీరిని బ్లూ-కాలర్ వర్గ బడుగులంటూ ఎగతాళి చేసే ప్రబుద్ధులు కూడా ఉండడం విచారకరం.

వైట్-కాలర్ వర్గం (అధిక ఆదాయం కలిగిన ఉద్యోగులు):

ఆఫీసుల్లో విధులు నిర్వహించే అధిక నెలసరిలా/వార్షిక వేతనం పొందుతున్న ఉద్యోగులను వైట్-కాలర్ వర్గ ప్రజలు అంటాం. కాళ్లకు బూట్లు, కోటు, షర్ట్కు టై ధరించి తెల్ల కాలర్ కలిగిన వస్త్రాలు ధరించడం వల్ల ఆ వర్గానికి చెందిన ఉద్యోగులను వైట్-కాలర్ వర్గంగా నామకరణం చేశారు. అటెండర్స్, క్లర్కులు, సూపరింటెండెంట్స్, ఆఫీసర్లు, అడ్మినిస్ట్రేటర్స్, మేనేజ్మెంట్ ఉద్యోగులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, మార్కెటింగ్ సిబ్బంది మొదలగు వర్గాలను వైట్-కాలర్డ్ వర్కర్స్ అని పిలుస్తాం. ఈ వర్గపు ఉద్యోగులు అధిక నెలసరి వేతనాలు పొందుతూ ఉన్నత చదువులతో సమాజంలో మంచి గుర్తింపు, మంచి వస్త్రాలు ధరిస్తూ సౌకర్యవంతమైన/విలాసవంతమైన జీవన విధానాన్ని కలిగి, బ్లూ-కాలర్ వర్గ శ్రమను పొందుతూ ఉంటారు. వైట్-కాలర్ ఉద్యోగులు తక్కువ సమయం విధులు నిర్వహిస్తూ ఎక్కువ వేతనం పొందుతారు. వైట్-కాలర్ ఉద్యోగాలకు గట్టి పోటీ ఉంటూనే ఉద్యోగాల కొరత అధికంగా ఉంటుంది.

గోల్డ్-కాలర్ వర్గం(అధిక ఉన్నత విద్య/నైపుణ్యాలు/వేతనం కలిగిన వర్గం):

ఉన్నత విద్యతో తమ తమ రంగం అత్యధిక వేతనం, గౌరవం పొందుతున్న డాక్టర్లు, సైంటిస్టులు, అత్యున్నత స్థాయి ప్రభుత్వ ప్రైవేట్ అధికారులు, ఇంజనీర్లు, లాయర్లు, పైలెట్స్, యూనివర్సిటీ అధ్యాపకులు, చార్టర్డ్ అకౌంటెంట్స్, ఉన్నత వ్యాపార వర్గాలు లాంటి వారిని గోల్డ్-కాలర్డ్ వర్గంగా గుర్తిస్తాం.

పింక్-కాలర్ వర్గం(నర్సింగ్ మహిళా స్టాఫ్):

ఆసుపత్రుల్లో పారామెడికల్ మహిళా సిబ్బంది, మహిళా సెక్రటరీ, ఉపాధ్యాయ, సోషల్ వర్క్, చైల్డ్కేర్ లాంటి విధులు నిర్వహించే మహిళలను పింక్-కాలర్ ఉద్యోగులు పిలుస్తాం.

గ్రీన్-కాలర్ వర్గం(పర్యావరణ హిత ఉద్యోగులు):

నేటి డిజిటల్ యుగంలో కాలుష్యం పెరగడంతో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం గ్రీన్ రంగు ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. ఈ వర్గపు ఉద్యోగులను గ్రీన్-కాలర్ వర్గంగా వర్ణిస్తాం.

రెడ్-కాలర్ వర్గం(రుణాలతో జీవితాలు గడిపే వర్గం):

రైతులు, రుణ నిధుల నుంచి వేతనాలు పొందే జనులు రెడ్-కాలర్ వర్గ జనులుగా పిలువబడుతున్నారు.

సిల్వర్-కాలర్ వర్గం(పదవి విరమణ అనంతరం పని చేసే వర్గం):

ఉద్యోగం నుంచి రిటైర్ అయిన తర్వాత కూడా వయోవృద్ధ దశలో పని చేయడానికి సిద్ధపడిన వారిని సిల్వర్-కాలర్ వర్గ ఉద్యోగులుగా పిలుస్తాం.

మిలటరీలో సేవలు అందించే ఉద్యోగులను "బ్రౌన్-కాలర్ వర్గం"గా, కొంత నైపుణ్యం కలిగి బ్లూ-కాలర్డ్తో పాటు వైట్-కాలర్డ్ ఉద్యగ విధులను నిర్వహించే వారిని "పర్పుల్-కాలర్ ఉద్యోగ వర్గం"గా, పోలీస్/అగ్నిమాపక సిబ్బంది/టీచర్స్/హాస్పటల్ సిబ్బంది/క్యాబ్-భద్రత సేవలు/బిపిఓ లాంటి ఉద్యోగ వర్గాలను "గ్రేడ్-కాలర్డ్ వర్గం"గా వర్గీకరిస్తూ పిలవడం జరుగుతున్నది. వ్యక్తులు నిర్వహించే విధులు, పనులను బట్టి కలర్-కాలర్డ్ వర్గంగా నామకరణం చేసినప్పటికీ వారు చేసే పనిని బట్టి చులకనగా చూడకుండా "డిగ్నిటీ ఆఫ్ లేబర్"కు గౌరవమిస్తూ అన్ని వర్గాల కలర్-కాలర్డ్ ప్రజలను సమానంగా ప్రేమిస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేయడానికి ప్రయత్నం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

'స్వావలంబన్ 2.0' ప్లీనరీ సమావేశంలో రక్షణ మంత్రి కీలక ప్రకటనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:రక్షణ, ఆవిష్కరణలలో 'ఆత్మనిర్భరతను' ప్రోత్సహించడానికి, 2023 అక్టోబర్ 04న న్యూఢిల్లీలో ప్రారంభమైన నేవల్ ఇన్నోవేషన్ అండ్ ఇండిజెనైజేషన్ ఆర్గనైజేషన్ (ఎన్ఐఐఒ) రెండు రోజుల సెమినార్ 'స్వావలంబన్ 2.0' ప్లీనరీ సెషన్ లో రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ అనేక ముఖ్యమైన ప్రకటనలు చేశారు. 98 అంశాలతో కూడిన సైనిక వ్యవహారాల విభాగం (డీఎంఏ) ఐదో పాజిటివ్ స్వదేశీకరణ జాబితాను విడుదల చేయడం ప్రధాన అంశం. అత్యంత సంక్లిష్టమైన వ్యవస్థలు, సెన్సర్లు, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఈ జాబితాలో చేర్చారు. డిఫెన్స్ అక్విజిషన్ ప్రొసీజర్ (డి ఎ పి) 2020లో ఇచ్చిన నిబంధనల ప్రకారం ఈ వస్తువులన్నింటినీ నిర్ణీత గడువులోగా స్వదేశీ వనరుల నుంచి కొనుగోలు చేయనున్నారు.

10వ డిఫెన్స్ ఇండియా స్టార్టప్ ఛాలెంజెస్ (డిస్క్ 10), డిస్క్ 10 ప్రైమ్ ఆఫ్ ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడీఇఎక్స్) కింద పరిశ్రమ కోసం 76 సవాళ్లను, ఫౌజీ కోసం ఐడెక్స్ కింద ఐదు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లను రాజ్ నాథ్ సింగ్ ప్రారంభించారు. ఐడీఇఎక్స్, యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ (యుఎస్ డి ఒ డి) సంయుక్తంగా ఖరారు చేసిన 'ఇండస్-ఎక్స్ మ్యూచువల్ ప్రమోషన్ ఆఫ్ అడ్వాన్స్డ్ కొలాబరేటివ్ టెక్నాలజీస్' (ఇంపాక్ట్) ఛాలెంజ్ ల కింద రెండు ఇండస్ ఎక్స్ సవాళ్లను రక్షణ మంత్రి ప్రారంభించారు. భారత నౌకాదళ రూపొందించిన అప్ డేటెడ్ ఇండిజెనైజేషన్ రోడ్ మ్యాప్ 'స్వావలంబన్ 2.0'ను ఆయన విడుదల చేశారు. సెమినార్ రెండవ రోజున రోడ్ మ్యాప్ సూక్ష్మాంశాలను వివరించడానికి పరిశ్రమ కోసం ఒక ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించనున్నారు.

శ్రీ రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ, నావికాదళంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి 2022లో జరిగిన తొలి స్వావలంబన్ సెమినార్ లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన స్ప్రింట్ ఇన్నోవేటివ్ ఛాలెంజ్ రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో దోహద పడిందని ప్రశంసించారు. ప్రధాని దార్శనిక నాయకత్వం దేశాన్ని ఎలాంటి సందేహం లేకుండా, ఆత్మవిశ్వాసంతో మిషన్ మోడ్ లో ముందుకు నడిపించిందని కొనియాడారు. భారత రక్షణ రంగం ప్రస్తుతం ఆవిష్కరణల పడవలో పయనిస్తోందని చెబుతూ, యువతకు కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించడానికి, అభివృద్ధి చేయడానికి ఒక వేదికను అందించినందుకు ఐడెక్స్ ను ఆయన ప్రశంసించారు, ఇది స్టార్టప్ ల పురోగతిని నిర్ధారించడమే కాకుండా, దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

విజ్ఞానం, ఆవిష్కరణల రంగంలో భారతదేశం ఎల్లప్పుడూ స్వయం సమృద్ధిగా ఉందని, 2014లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి రంగంలోనూ 'ఆత్మనిర్భర్' అనే భావనను పునరుజ్జీవింపజేసిందని రక్షణ మంత్రి అన్నారు. "విదేశీ దురాక్రమణల కారణంగా మన వినూత్న విధానాన్ని మర్చిపోయాం. ' స్థానిక' ('లోకల్')అనే పదం తక్కువ నాణ్యతకు పర్యాయపదంగా మారింది. ఇప్పుడు ఆ మనస్తత్వం నుంచి విముక్తి పొందుతున్నాం. మన ప్రధాన మంత్రి 'వోకల్ ఫర్ లోకల్' ప్రచారాన్ని ప్రారంభించి స్థానిక వస్తువుల పట్ల గౌరవాన్ని పునరుద్ధరించారు. మన యువత ఇప్పుడు తమ అంతర్గత బలాన్ని గుర్తించి అంతర్గత సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. రాబోయే కాలంలో తమ వినూత్న విధానం, పరిజ్ఞానంతో దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారు" అని అన్నారు.

ఐడెక్స్, ఎన్ ఐఐఓ, టెక్నాలజీ డెవలప్ మెంట్ యాక్సిలరేషన్ సెల్ (టి-డాక్) వంటి కార్యక్రమాల ద్వారా స్వావలంబన భారత్ ను నిర్మించడంలో రక్షణ ఉత్పత్తుల విభాగం శ్రీ కీలక పాత్ర పోషించిందని శ్రీ రాజ్ నాథ్ సింగ్ ప్రశంసిస్తూ, యువతను రక్షణ రంగంతో, ముఖ్యంగా ఆర్ అండ్ డి , తయారీ రంగంతో అనుసంధానించడానికి మరింత కృషి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఐడెక్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరి చేందుకు ఆయన పలు సూచనలు చేశారు.

సాంకేతిక సవాళ్లను జాగ్రత్తగా అంచనా వేయాలని రక్షా మంత్రి పిలుపునిచ్చారు - అవి నేటి కాలానికి అనుగుణంగా అత్యాధునికంగా ఉన్నాయా , సమీప భవిష్యత్తులో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం ఆశించబడుతుందా. ఇప్పటికే మార్కెట్లో ఎక్కడైనా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందా లేక మళ్లీ చక్రం కనుగొంటున్నామా అనేది నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానం సాధ్యాసాధ్యాలను అంచనా వేయడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ఆర్ అండ్ డి పై ఖర్చుకు మంచి విలువను అందిస్తుంది అని ఆయన అన్నారు. ఏదైనా సాంకేతిక పరిజ్ఞానం లేదా సవాలును ప్రవేశపెట్టడానికి ముందు ఈ విశ్లేషణను నిర్వహించే బలమైన యంత్రాంగాన్ని రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకోసం డి డి పి, డి ఆర్ డి ఒ సాయుధ బలగాలు కలిసి నిపుణులతో కూడిన స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చని, ఇది విశ్లేషణ యంత్రాంగాన్ని మరింత మెరుగుపరుస్తుందని ఆయన అన్నారు. గత సవాళ్ల సమయంలో అభివృద్ధి చేసిన ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్కెట్ లో ఎక్కడ ఉంచారో అంచనా వేయాలని రాజ్ నాథ్ సింగ్ సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే ఆ దిశగా సంస్కరణలు చేపట్టాలని సూచించారు. 50 సవాళు ఉన్నాయని, వాటన్నింటినీ సాధిస్తున్నామంటే సవాలు స్థాయిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ఆవిష్కరణలకు ఊతమిస్తుందని చెప్పారు.

ముందుకు సాగడానికి పనిని నిరంతరం మదింపు చేయాలని రక్షణ మంత్రి నొక్కి చెప్పారు. ఈ ఛాలెంజ్ కు స్ప్రింట్ అని పేరు పెట్టవచ్చునని, అయితే మారథాన్ రేస్ లాగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. "మనం కొన్ని మీటర్ల మాత్రమే కవర్ చేయాల్సిన అవసరం లేదు. మైళ్ల దూరం ప్రయాణించాలి. ఇది స్ప్రింట్, మారథాన్ రెండూ' అని తెలిపారు.

ఈ సందర్భంగా నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్ హరి కుమార్ మాట్లాడుతూ, గత ఏడాది నౌకాదళం 75 సవాళ్లకు పరిష్కారాలను కోరిందని, 1,000 కంటే ఎక్కువ ప్రతిస్పందనలను పొందిందని, డిస్క్ 7 స్ప్రింట్ , స్ప్రింట్-ప్రైమ్ కింద 118 విజేతలను ప్రకటించిందని, ఐడెక్స్ ,పరిశ్రమ మధ్య 100 కి పైగా సాంకేతిక అభివృద్ధి ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. వీటిని గ్లోబల్ ఫస్ట్, గేమ్ ఛేంజర్స్, ఫోర్స్ గుణకాలుగా ఆయన అభివర్ణించారు. రేఖీయ వృద్ధిని దాటి కాంపౌండింగ్ అంటే ఒక సాంకేతికతను అవలంబించడమే నౌకాదళ లక్ష్యమని నౌకాదళాధిపతి చెప్పారు. విజన్ డ్రీమ్ మొదలు అయిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మన నత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పిన రక్షణ పరిశ్రమ, ఎంఎస్ఎంఇ లు, స్టార్టప్లు,, విద్యారంగాన్ని ఆయన అభినందించారు.

ఐదవ పాజిటివ్ స్వదేశీకరణ జాబితా

భాగస్వాములందరితో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపిన తర్వాత ఐదో పాజిటివ్ స్వదేశీకరణ జాబితాను డి ఎం ఎ రూపొందించింది. ముఖ్యమైన ప్లాట్ ఫామ్ లు, వెపన్ సిస్టమ్ అండ్ సెన్సార్లు ,యుద్ధ సామగ్రితో పాటు ప్రధాన వ్యవస్థల భాగాల దిగుమతి ప్రత్యామ్నాయంపై ఇది ప్రత్యేక దృష్టి పెడుతుంది, ఇవి అభివృద్ధి చేయబడుతున్నాయి .రాబోయే ఐదు నుండి పది సంవత్సరాలలో దృఢమైన ఆర్డర్లుగా మారతాయి.

ప్రముఖమైన వాటిలో -ఫ్యూచరిస్టిక్ ఇన్ ఫాంట్రీ కాంబాట్ వెహికల్, ఆల్-టైరైన్ వెహికల్స్, ఆర్మీ కోసం 2 కిలోల పేలోడ్ తో రిమోట్లీ పైలట్ ఎయిర్ బోర్న్ వెహికల్స్, నేవల్ షిప్ బోర్న్ మానవరహిత వైమానిక వ్యవస్థ, మీడియం అప్ గ్రేడ్ లో ఎండ్యూరెన్స్ క్లాస్ వ్యూహాత్మక డ్రోన్, ఆర్మీ కోసం ఎలక్ట్రిక్ లైట్ వెహికల్, ఆర్టిలరీ కోసం మీడియం రేంజ్ ప్రెసిషన్ కిల్ సిస్టమ్, ఆర్మీ కోసం నెక్స్ట్ జనరేషన్ లో లేవల్ లైట్ రాడార్, ఆటోమేటిక్ కెమికల్ ఏజెంట్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టమ్, ఆర్మర్డ్ ఫైటింగ్ వెహికల్ (ఎఎఫ్ వి) ప్రొటెక్షన్ అండ్ కౌంటర్ మెజర్స్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ మొబైల్ కామోఫ్లేజ్ సిస్టమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత శాటిలైట్ ఇమేజ్ అనాలిసిస్, ట్యాంక్ టి - 90 ఎస్ / ఎస్కె కోసం గైడెడ్ వెపన్ సిస్టమ్ కోసం టెస్ట్ ఎక్విప్మెంట్, ఆప్టిక్ ఫైబర్ ఆధారిత నెట్వర్క్ కోసం క్వాంటమ్ కీ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (200 కిలోమీటర్ల పరిధి వరకు), వెరీ హై ఫ్రీక్వెన్సీ రాడార్, నావల్ ప్లాట్ఫామ్స్ కోసం ఎలక్ట్రో ఆప్టిక్ ఫైబర్ కంట్రోల్ సిస్టమ్, ఎంఐ-17 హెలికాప్టర్ కోసం క్యాబిన్ నోస్ సెక్షన్ కోసం ఆర్మర్ ప్లేట్లు, ఎఎం-ఎఐ-ఓ క్షిపణి సిస్టమ్ కోసం ఆటోమేటెడ్ మొబైల్ టెస్ట్ సిస్టమ్; వైమానిక దళానికి మల్టీఫంక్షనల్ ఏవియేషన్ గ్రౌండ్ ఎక్విప్ మెంట్, ఎంఐ-17 వీ5 హెలికాప్టర్ కు గ్రావిటీ రోలర్లు, పీ-8ఐ, మిగ్ 29-కే విమానాల ఫ్లేర్స్ మొదలైనవి ఉన్నాయి.

ఈ జాబితాలోని అంశాలు సాయుధ దళాల ధోరణి , భవిష్యత్తు అవసరాలను అర్థం చేసుకోవడానికి , దేశంలో అవసరమైన పరిశోధన , అభివృద్ధి, తయారీ సామర్థ్యాన్ని సృష్టించడానికి దేశీయ పరిశ్రమకు పుష్కలమైన విజిబిలిటీని, అవకాశాన్ని అందిస్తాయి.

రక్షణ రంగంలో స్వావలంబన కోసం రక్షణ మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. స్వదేశీకరణ సాధనలో సానుకూల స్వదేశీకరణ జాబితాలు అత్యంత ముఖ్యమైన పరివర్తనాత్మక సంస్కరణలలో ఒకటి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల క్రియాశీలక భాగస్వామ్యంతో రక్షణ రంగ స్వయం సమృద్ధి సాధించడానికి, ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'లో ఇది కీలక భాగం.

411 మిలిటరీ వస్తువులతో కూడిన నాలుగు పాజిటివ్ స్వదేశీకరణ జాబితాలను డీఎంఏ గతంలో ప్రకటించింది. డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ (డీపీఎస్ యూ) కోసం లైన్ రీప్లేస్ మెంట్ యూనిట్లు/సబ్ సిస్టమ్స్/స్పేర్స్ అండ్ కాంపోనెంట్స్ సహా మొత్తం 4,666 అంశాలతో కూడిన నాలుగు పాజిటివ్ స్వదేశీకరణ జాబితాలను డీడీపీ నోటిఫై చేసింది.

ప్రభుత్వం చేపట్టిన వివిధ సంస్కరణలతో పరిశ్రమ, ముఖ్యంగా ప్రైవేటు రంగం అత్యంత సంక్లిష్టమైన వ్యవస్థలు, సెన్సార్లు, సిమ్యులేటర్లు, ఆయుధాలు , మందుగుండు సామగ్రి మొదలైన వాటిని తయారు చేయడానికి / సమీకృతం చేయడానికి విశ్వాసాన్ని ,సామర్థ్యాన్ని పెంచుకుంటోందని గమనించడం ప్రోత్సాహకరంగా ఉంది. టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ సామర్థ్యాల్లోకి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశీయ ఆర్ అండ్ డీ సామర్థ్యాన్ని ప్రేరేపించే అవకాశం ఉంది. డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ లో పెరుగుతున్న దేశీయ పరిశ్రమ సామర్థ్యాన్ని గుర్తించడంతో పాటు, బలమైన , స్వావలంబన రక్షణ పరిశ్రమను ప్రోత్సహించడానికి, దిగుమతులను తగ్గించడానికి సానుకూల స్వదేశీకరణ జాబితాలు బలమైన సంకల్పాన్ని సూచించాయి. వచ్చే 5 నుంచి 10 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థకు, వృద్ధికి రక్షణ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్న వాస్తవాన్ని గుర్తించింది.

ఐడెక్స్ డిస్క్ 10 అండ్ డిస్క్ 10 ప్రైమ్ సవాళ్లు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిస్క్ 10 అండ్ డిస్క్ 10 ప్రైమ్ కింద రక్షణ మంత్రి పరిశ్రమ కోసం 76 ఛాలెంజ్ లను ప్రారంభించారు. త్రివిధ దళాలు, ఇండియన్ కోస్ట్ గార్డ్, డీపీఎస్ యూలు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, మిషన్ డెఫ్ స్పేస్ నుంచి వచ్చిన ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లు ఈ సవాళ్లలో ఉన్నాయి. వీటితో పాటు ఐడెక్స్ ఫర్ ఫౌజీ (ఐ4ఎఫ్) పథకం కింద ఐదు సమస్యలను కూడా ప్రారంభించారు.

ఇండస్ ఎక్స్ సవాళ్లు

భారతదేశం, యుఎస్ లోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలు, వ్యాపారాలు , విద్యా సంస్థల మధ్య వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యం , రక్షణ పారిశ్రామిక సహకారాన్ని విస్తరించడానికి ఐడిఎక్స్ ఇటీవల వాషింగ్టన్ డిసిలో ఇండియా-యుఎస్ డిఫెన్స్ యాక్సిలరేషన్ ఎకోసిస్టమ్ (ఇండస్ ఎక్స్) కార్యక్రమాన్ని నిర్వహించింది. సెమినార్ సందర్భంగా రక్షణ మంత్రి ప్రారంభించిన ఇంపాక్ట్ కింద మూడు నెలల స్వల్ప వ్యవధిలోనే ఐడెక్స్, యూఎస్ డీవోడీ రెండు సంయుక్త ఇండస్ ఎక్స్ ఛాలెంజ్ లను ఖరారు చేశాయి. భారత్ లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఐడెక్స్ విజేతలను, ముఖ్యంగా ఇప్పటికే కొనుగోలు కాంట్రాక్టులు పొందిన వారిని సన్మానించారు.

ఐడెక్స్ ఇన్నోవేటర్స్ హబ్ (ఐఐహబ్) ద్వారా డిఫెన్స్ ఎకోసిస్టమ్ లోకి నివెంచర్ క్యాపిటల్ ను ప్రవేశపెట్టేందుకు ఎన్ఐఐవో, డిఫెన్స్ ఇన్నోవేషన్ ఆర్గనైజేషన్ (డీఐఓ) సంయుక్తంగా ఒప్పందం కుదుర్చుకున్నాయి. సదస్సులో 'ఇన్వెంట్' (ఐడెక్స్- నేవీ వెంచర్ ఫర్ టెక్నాలజీ)ను ప్రారంభించారు. వీటితో పాటు మరి కొన్ని ఎంవోయూలు కూడా కుదుర్చుకున్నారు. వీటిలో విద్యారంగం, పరిశ్రమతో ఎన్ఐఐఒ ఎంవోయూలు ఉన్నాయి.

రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) , భారత నౌకాదళం అభివృద్ధి చేసిన ఒక డ్యూయల్ చిప్ డెబిట్ కార్డు అయిన ఎస్ బి ఐ ఎన్ ఎ వి ఇక్యాష్ కార్డును కూడా ప్రారంభించారు. సమంత్రంలో ఉండగా , బ్యాంకుతో డైరెక్ట్ కనెక్టివిటీ లేనప్పుడు ఆన్ లైన్ మోడ్ (రెగ్యులర్ డెబిట్ కార్డుగా) అలాగే ఆఫ్ లైన్ మోడ్ లో ఈ కార్డును ఉపయోగించుకోవచ్చు. వివిధ భారత నావికాదళ నౌకల్లో ఈ కార్డును అభివృద్ధి చేసి పరీక్షించగా, ఇప్పుడు పాన్ నేవీ ప్రయోగానికి సిద్ధమైంది.

రాష్ట్రానికి కొత్తగా రూ.2851 కోట్ల పెట్టుబడులతో 13 పరిశ్రమలు-జగన్

అమరావతి, అక్టోబర్ 5:తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఏపీ సీఎం వైఎస్ జగన్ చెప్పారు. ఆహారశుద్ధి, ఇథనాలు పరిశ్రమలను ఏపీ సీఎం వైఎస్ జగన్ బుధవారం నాడు వర్చువల్ గా ప్రారంభించారు. మొత్తం 13 ప్రాజెక్టుల ద్వారా రూ. 2,851 కోట్ల పెట్టుబడులు రానున్నట్టుగా ఆయన తెలిపారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దక్కుతుందన్నారు. ఈ పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగావకాశాలు దక్కుతాయని సీఎం జగన్ చెప్పారు. 13 జిల్లాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో యువతకు ఉపాధి దక్కుతుందన్నారు. ఆహారశుద్ధి పరిశ్రమల ద్వారా 90,700 మంది రైతులకు లబ్ధి పొందే అవకాశం ఉందని సీఎం జగన్ వివరించారు. ప్రభుత్వం తరపున ఏమైనా సౌకర్యాలు అవసరమైతే ఒక్క ఫోన్ చేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం జగన్ సూచించారు.

తెలంగాణలో చేసే ప్రతి పనికి కేంద్ర ప్రభుత్వం డబ్బులే....

మహబూబాబాద్, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిజెపి జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి హాజరై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మాటలను తెలంగాణ యువత నమ్మే స్థితిలో లేదని చాపకింద నీరుల యువత బీజేపీకి స్వచందంగా వచ్చి బీజేపీ గెలుపు కోసం బాధ్యతగా పని చేస్తారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవని తుపాకీ రాముని మాటలుగా తెలంగాణ ప్రజలు నిర్ధారించారని అన్నారు. తెలంగాణలో చేసే ప్రతి పనికి కేంద్ర ప్రభుత్వం డబ్బులే, గొప్పలు చెప్పుకునేది మాత్రం తెలంగాణ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీ బలాన్ని చూసి తట్టుకోలేక అవాకులు చివాకులు చేస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ డిపాజిట్లు దక్కకుండా చేస్తామని అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన ,రాచరిక పాలన పారదోలాలని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 75 నుంచి 80 సీట్లు సాధించి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గిరిజన యూనివర్సిటీ పనుపు బోర్డు మంజూరి చేసి చరిత్రలో నిలిచారని అన్నారు. అదేవిధంగా గ్యారంటీ వారంటీ లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, తలారీ సోమయ్య ,కొయ్యడి ముకేశ్, ఉడుత శ్యామ్ ,జలగం ఆనంద్, కట్టొజ్ భాస్కర్ ,గజ్జి ప్రసాద్ ,జాటోత్ శెంకర్ ,కోట కుమార్ ,పనికర యాకయ్య పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం...

-జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ప

మెగా డీఎస్సీకి 4నెలలు వాయిదా వెయ్యాలి

– టీచర్ పోస్టులు 5వేలు కాదు – 24వేలు భర్తీ చేయాలి

–వేలాదిమందితో భారీ ధర్నా..దద్దరిల్లిన ఇందిరా పార్క్

హైదరాబాద్ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్ సెప్టెంబర్ మెగా డీఎస్సీకి 4నెలలు వాయిదా వేయాలని, టీచర్ పోస్టులు 5వేలు భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. వాస్తవంగా 25 వేలకు పైగా ఖాళీగా ఉంటే 5వేలు ఎలా భర్తీ చేస్తారని మొత్తం భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసి ఛైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యం లో వేలాది నిరుద్యోగులు నేడు ఇందిరా పార్క్ వద్ద ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, ముఖ్యతిథులుగా కోదండ రామ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మల్లు రవి పాల్గొని ప్రసంగించారు. నిరుద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి అన్నారు. వెంటనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసే వరకు నిరుద్యోగుల తరుపున పోరాటం చేస్తానని తెలిపారు. ఈ ధర్నాకు నీల వెంకటేష్, నాయ కత్వం వహించారు.ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5089 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని వెల్లడించింది. ప్రకటించిన ఈ పోస్టులను గమనించితే ఈ 5089 పోస్టులలో 33 జిల్లాల వారీగా రోస్టర్ ప్రకారం విభజిస్తే ఒకటి రెండు పోస్టులు కూడా రావడం లేదు. ఆశావాహులు మాత్రం వేల సంఖ్యలో ఉన్నారు. గత ఏడు సంవత్సరాలుగా దాదాపు ఐదున్నర లక్షల నుంచి ఆరు లక్షల మంది డిఎడ్/బీఎడ్ అభ్యర్థులు అనగా డీఎస్సీ అభ్యర్థులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. గత సంవత్సరం 2022 మార్చి నెలలో అసెంబ్లీ సమావేశాలలో సీఎం కేసీఆర్ గారు ప్రసంగిస్తూ విద్యాశాఖ పరిధిలో 13086 టీచర్ పోస్టుల భర్తీ చేస్తామని వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తామని వెల్లడించారు. తర్వాత ఆ నోటిఫికేషన్ ఊసే మర్చిపోయారు.. తీరా ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల కోడ్ రాబోతున్న హడావిడిలో కేవలం 5089 పోస్టులకు సంబందించి నోటిఫికేషన్ జారీ చేస్తున్నాము అని విద్యాశాఖ మంత్రి వెల్లడించారు. ఈ ప్రకటన కూడా ఇఱ పరీక్ష ముగియగానే డీఎస్సీ ప్రకటన జారీ చేస్తామని వెల్లడించారు. కానీ ఇప్పుడు హడావిడిగా గందరగోళ పరిస్థితులలో దానికి విరుద్ధంగా టెట్ పరీక్ష రాయకముందుగానే డీఎస్సీ పరీక్ష యొక్క నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యర్థులను అయోమయానికి గురి చేయడం జరుగుతుందన్నారు.

ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పిఎం విశ్వకర్మ కౌశల్‌తో జత కలుపండి

–సీఎం జగన్‌తో బడ్జెట్ పెంచి చేతివృత్తులని ఆదుకోండి

–జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్

తాడేపల్లి అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటు చేసిన పీఎం విశ్వకర్మ కౌశల్య యోజన స్కీములో రాష్ట్ర బడ్జెట్ని జత కలిపి రాష్ట్రంలో ఉన్న సాంప్రదాయ చేతి వృత్తిదారుల అభివృద్ధికి పాటుపడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ కలిసి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాంప్రదాయ చేతివృత్తుల వారి కోసం మారిన టెక్నాలజీలో శిక్షణ బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం టెక్నాలజీ ద్వారా మార్కెటింగ్ సదుపాయాలతో కూడిన ఈ ప్రత్యేకమైన స్కీము అన్ని వర్గాల వారికి ఉపయోగపడటమే కాక ఏ రాష్ట్ర ప్రభుత్వమైతే దీనిని ప్రత్యేకంగా గుర్తించి ముందుకు తీసుకువెళతదో ఆ రాష్ట్రంలో సాంప్రదాయ చేతివృత్తుల పని వారి కుటుంబాలు అభివృద్ధిలోకి రావడం తథ్యమని దీనికై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారితో ప్రత్యేకంగా సంప్రదించి మరిన్ని నిధులు ఏర్పాటు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు చల్ల మధుసూదన్ రెడ్డి గారిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి గురవాచారి పాల్గొన్నారు

బీహార్–జార్ఖండ్ పరిధిలోని నార్త్ కోయెల్ రిజర్వాయర్ ప్రాజెక్టులో మిగిలిన పనులపై

అంచనా వ్యయం సవరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఆర్థిక వ్యవహారాల కమిటీ (సిసిఇఎ) ఇవాళ నార్త్ కోయెల్ జలాశయ ప్రాజెక్టులో మిగిలిన పనుల పూర్తిపై అంచనా వ్యయం సవరణకు ఆమోదించింది. ఈ మేరకు 2017 ఆగస్టులో ఈ పనుల అంచనా వ్యయం రూ.1,622.27 కోట్లు (కేంద్ర వాటా: రూ.1,378.60 కోట్లు)కాగా, కేంద్ర జలవనరులు –నదుల అభివృద్ధి–గంగా పునరుజ్జీవన మంత్రిత్వ శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖలు దీన్ని రూ.2,430.76 కోట్ల (కేంద్ర వాటా: రూ.1,836.41 కోట్లు)కు పెంచి సవరణ ప్రతిపాదనలు పంపగా మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులో మిగిలిన పనులు పూర్తయితే బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని 4 కరవు పీడిత జిల్లాల్లో ఏటా అదనంగా 42,301 హెక్టార్లకు సాగునీరు అందుతుంది.

రెండు రాష్ట్రాల్లోని ఆయకట్టుకు సాగునీరు అందించే నార్త్ కోయెల్ జలాశయం ఒక ప్రధాన అంతర్రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టు.

దీనికి సంబంధించి కుత్కు గ్రామం (జార్ఖండ్‌లోని లాతేహరి జిల్లా) సమీపాన కోయెల్ నదిపై ఉత్తరాన ఒక ఆనకట్ట ఉంది. ఈ ఆనకట్టకు 96 కిలోమీటర్ల దిగువన (పాలము జిల్లా మొహమ్మద్‌గంజ్ వద్ద) ఒక బ్యారేజీ నిర్మించబడింది. ఈ బ్యారేజీ నుంచి కుడి, ఎడమ ప్రధాన కాలువలు ఆయకట్టుకు సాగునీరు అందిస్తాయి. కాగా, ఆనాటి బీహార్ ప్రభుత్వం 1972లో తమ సొంత వనరులతో ప్రధాన ఆనకట్ట నిర్మాణం, దాని అనుబంధ నిర్మాణ పనులు చేపట్టింది. అయితే, అప్పటి నుంచి నత్తనడకన సాగిన పనులు 1993లో రాష్ట్ర అటవీశాఖ అభ్యంతరంతో నిలిచిపో యాయి. జలాశయం నిండినపుడు బెత్లా జాతీయ పార్కు, పాలములోని పులుల అభయారణ్యం ముంపు బారినపడే ముప్పు ఉందన్న ఆందోళనే ఇందుకు కారణం.

ఈ ప్రాజెక్టు పనులు అక్కడితో స్తంభించిపోయాక 20 ?ంఏటా 71,720 హెక్టార్లకు మాత్రమే సాగునీరు అందుతూండేది. అటుపైన 2000 సంవత్సరంలో బీహార్ విభజన ద్వారా జార్ఖండ్ ఏర్పడినప్పుడు జలాశయం ప్రధాన పనులు ఈ కొత్త రాష్ట్రం పరిధిలోకి వెళ్లిపోయాయి. అంతేకాకుండా 11.89 కిలోమీటర్ల పొడవైన ఎడమ ప్రధాన కాలువ, 110.44 కిలోమీటర్ల కుడి ప్రధాన కాలువలో 31.40 కిలోమీటర్ల మేర జార్ఖండ్‌లోనే ఉండిపోయింది. అనంతరం నార్త్ కోయెల్ జలాశయం నిర్మాణ లబ్ధిని ప్రజలకు అందించాలని 2016లో కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. తదనుగుణంగా పాలము పులుల అభయారణ్యానికి ముంపు ముప్పు లేకుండా ఆనకట్ట ఎత్తు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా మిగిలిన పనుల పూర్తికి అధికారులు రూ.1,622.27 కోట్లతో అంచనాలు రూపొందించగా 2017 ఆగస్టులో కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ఈ నేపథ్యంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థన మేరకు మరికొన్ని అదనపు పనుల అవసరాన్ని గుర్తించి, వాటిని కూడా అందులో చేర్చింది. ఈ మేరకు కుడి, ఎడమ ప్రధాన కాలువల్లో నిర్దేశిత నీటిపారుదల సామర్థ్యం దిశగా సాంకేతికపరమైన లైనింగ్ అవసరాన్ని కూడా అధికారులు గుర్తించారు. అలాగే గయ పంపిణీ వ్యవస్థ, రెండు కాలువల లైనింగ్ సహా మార్గమధ్యంలో పునర్నిర్మాణం, కొన్ని కొత్త నిర్మాణాలు, ప్రభావిత కుటుంబాల కోసం సహాయ–పునరావాస ప్రత్యేక ప్యాకేజీ తదితరాలతో వ్యయ అంచనాలను నవీకరించారు. దీని ప్రకారం.. మిగిలిన పనుల పూర్తికి రూ.2430.76 కోట్లు అవసరమని, ఇందులో కేంద్రం తన వాటాగా రూ.1836.41 కోట్లు మంజూరు చేయాల్సి ఉంటుందని అంచనాలు రూపొందించగా మంత్రిమండలి ఇవాళ ఆమోదముద్ర వేసింది.

తెలంగాణలో ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం

–మొత్తం 22,02,168 ఓట్లను తొలగింపు

–ప్రస్తుతం ఓటర్లు 3,17,17,389 మంది

న్యూఢిల్లీ అక్టోబర్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రేపో మాపో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. ప్రక్షాళన అనంతరం మొత్తం 22,02,168 ఓట్లను తొలగించినట్లు తెలిపింది. తొలిగించిన ఓట్లు పోగా తెలంగాణలో ప్రస్తుతం 3,17,17,389 ఓట్లు ఉన్నాయి.మొత్తం ఓటర్లలో ట్రాన్స్‌జెండర్లు 2,557 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 15,338 మంది, ఓవర్సీస్ ఓటర్లు 2,780 మంది ఉన్నట్లు జాబితాలో పేర్కొన్నా రు. ఇక 3.17 కోట్లకు పైగా ఉన్న ఓట్లలో మహిళా ఓటర్లు 1,58,43 ,339 మంది ఉండగా, పురుష ఓటర్లు 1,58,71,493 మంది ఉన్నట్లు ఓటర్ల జాబితా స్పష్టంచేసింది.కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మరో రెండు మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల బృందం హైదరాబాద్‌కు చేరుకుని ఎన్నికల ఏర్పాట్లపై అధికారులు, వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నది. ఎన్నికల బృందం మూడు రోజుల పర్యటన రేపటితో ముగియనుంది. ఆ తర్వాత తెలంగాణ ఎన్నికలపై ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే గండ్ర

వరంగల్, అక్టోబర్ 5: పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం జయశంకర్ జిల్లా చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. జడలపేటలో రూ.50లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు వెంట సైడ్ డ్రైన్ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రామచంద్రపురంలో రూ.10లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. నవాబుపేటలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, రూ.10లక్షలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, రూ.50లక్షలతో ప్రధాని రహదారి వెంట సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దసరా పండుగకు అందిస్తున్న బతుకమ్మ కానుక బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ దావు వినోద, జడ్పిటిసి గొర్రెసాగర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు రత్నాకర్ రెడ్డి, హజ్రా బేగం, కసిరెడ్డి సాయి సుధా,పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు చట్టం 1956 కింద

కృష్ణా జల వివాద ట్రిబ్యునల్–ఎఎకి సంబంధించిన నిబంధనలను ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఐఎస్ఆర్‌డబ్ల్యూడి యాక్ట్‌లోని సెక్షన్ 5(1) కింద తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్(ఏపీ) రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్–ఎఎ (కెడబ్ల్యూడిటి–ఎఎ)కి మరింత రిఫరెన్స్ (టిఒఆర్) జారీకి ఆమోదం తెలిపింది. ఇది చట్టపరమైన అభిప్రాయాన్ని స్వీకరించడం మరియు దాని ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం (జీఒటి) ఫిర్యాదులో అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల (ఐఎస్ ఆర్‌డబ్ల్యూడి) చట్టం, 1956 సెక్షన్ (3) కింద లేవనెత్తిన సమస్యలపై ఆధారపడి ఉంటుంది.

కృష్ణా నదీ జలాల వినియోగం, పంపిణీ లేదా నియంత్రణపై రెండు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం తెలంగాణ మరియు ఏపీ రెండు రాష్ట్రాలలో వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది మరియు ఈ రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. తద్వారా మన దేశ నిర్మాణంలో సహాయపడుతుంది.

ఐఎస్ఆర్‌డబ్ల్యూడి చట్టం, 1956 సెక్షన్ 3 ప్రకారం పార్టీ రాష్ట్రాలు చేసిన అభ్యర్థనలపై కేంద్ర ప్రభుత్వం 02.04.2004న కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–ఎఎని ఏర్పాటు చేసింది. తదనంతరం 02.06.2014న భారత యూనియన్‌లో తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి ఉనికిలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (ఏపిఆర్ఏ), 2014లోని సెక్షన్ 89 ప్రకారం, ఏపిఆర్ఏ, 2014లోని పేర్కొన్న సెక్షన్‌లోని క్లాజులు (ఎ) మరియు (బి)లను పరిష్కరించడానికి కెడబ్ల్యూడిటి–ఎఎ పదవీకాలం పొడిగించబడింది.

తదనంతరం, తెలంగాణ ప్రభుత్వం (జీఒటి) 14.07.2014న భారతప్రభుత్వ జలవనరులు, నది అభివృద్ధి డ గంగా పునరుజ్జీవన శాఖ (డిఒడబ్ల్యూఆర్,ఆర్‌డిఎజీఆర్), జలశక్తి మంత్రిత్వ శాఖ (ఎంఒజెఎన్) ఫిర్యాదును ఫార్వార్డ్ చేసింది. కృష్ణా నదీ జలాల వినియోగం, పంపిణీ లేదా నియంత్రణపై వివాదాన్ని ఇది సూచిస్తోంది. 2015లో గౌరవనీయ సుప్రీం కోర్ట్ (ఎస్సి)లో జీఒటి ద్వారా రిట్ పిటిషన్ కూడా దాఖలు చేయబడింది. 2018లో జీఒటి డిఒడబ్ల్యూఆర్, ఆర్‌డిఎజీఆర్,ఎంఒజేఎన్‌ని కంప్లైంట్ చేయడం ద్వారా ప్రస్తుత కెడబ్ల్యూడిటి–ఎఎకి ఫిర్యాదు చేయాలని అభ్యర్థించింది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సూచన పరిధి మాత్రమే. ఈ విషయం తరువాత 2020లో గౌరవనీయ మంత్రి (జల శక్తి) ఆధ్వర్యంలో జరిగిన 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించబడింది. 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించినట్లుగా జీఒటి 2021లో పేర్కొన్న రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంది మరియు తదనంతరం ఈ విషయంలో డిఒడబ్ల్యూఆర్,ఆర్‌డిఎజీఆర్ ద్వారా చట్ట డ న్యాయ మంత్రిత్వ శాఖ (ఎంఒఎల్‌డజే) యొక్క చట్టపరమైన అభిప్రాయాన్ని కోరింది.

సిక్కింని ముంచెత్తిన ఆకస్మిక వరదలు.. 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు

సిక్కిం అక్టోబర్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈశాన్య రాష్ట్రం సిక్కిం ని ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. గత రాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఉత్తర సిక్కింలోని లాచెన్ లోయలో గల తీస్తా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో వరదలు సంభవించాయి. ఈ వరదల్లో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. వారి కోసం గాలింపు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ఉత్తర సిక్కింలోని లొనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో తీస్తా నదిలో నీటి మట్టం ఒక్కసారిగా పెరిగింది. అదే సమయంలో చుంగ్‌థాంగ్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పరిస్థితి తీవ్రతరమైంది. దిగువ ప్రాంతంలో నీటిమట్టం 20 అడుగుల మేర పెరిగింది. దీంతో అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ వల్ల వరదలు వెల్లువెత్తాయి.సింగ్టామ్ సమీపంలోని బర్దంగ్ వద్ద పార్క్ చేసిన ఆర్మీ వాహనాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఇందులో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. గల్లంతైన సిబ్బంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆకస్మిక వరదల వల్ల లాచెన్ లోయ వెంబడి ఉన్న అనేక ఆర్మీ స్థావరాలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. నది పొంగి ప్రవహించడంతో తీస్తా నదిపై ఉన్న సింథ వ్ ఫుట్ బ్రిడ్జి కూలిపోయింది.ఆకస్మిక వరదలతో రాష్ట్రంలోని చాలా రోడ్లు, వంతెనలు ఎక్కడికక్కడ కొట్టుకుపోయాయి. దీంతో అప్రమత్తమైన సిక్కిం ప్రభుత్వం బుధవారం రాష్ట్రంలో హై అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తీస్తా నది సమీప ప్రాంతానికి వెళ్లొద్దని హెచ్చరించింది. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది.

వరల్డ్‌కప్‌తో భారత ఆర్థిక వ్యవస్థకు 22వేల కోట్ల లాభం !

న్యూఢిల్లీ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ భారతీయ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనున్నది. వరల్డ్ కప్ సమయంలో సుమారు 22 వేల కోట్లు భారత ఆర్థిక వ్యవస్థలోకి వచ్చి చేరే అవకాశాలు ఉన్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇవాళ ప్రారంభమైన ఈ టోర్నీ.. నవంబర్ 15 వరకు సాగనున్నది. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ విజిటర్స్ భారీ సంఖ్యలో ప్రయాణం చేయనున్నారు. పది నగరాల్లో మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో.. ఆ పట్టణాల్లో ఉన్న హోటల్ ఇండస్ట్రీ భారీగా ఆదాయాన్ని ఆర్జించనున్నది. ఆర్థికవేత్తలు జాహ్నవి ప్రభాకర్, ఆదితి గుప్తాలు ఈ అంచనా వేశారు.2011 తర్వాత ఇండియాలో మళ్లీ వన్డే వరల్డ్‌కప్ టోర్నీ జరుగుతున్నది. ఇండియాలో ప్రస్తుతం ఫెస్టివల్ సీజన్ కావడం వల్ల మ్యాచ్ నిర్వహణకు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. టీవీలు, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా మ్యాచ్‌లను వీక్షించే ప్రేక్షకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 2019తో పోలిస్తే ఆ సంఖ్య భారీగా పెరుగనున్నట్లు భావిస్తున్నారు. టీవీ, లైవ్ స్ట్రిమింగ్ ద్వారా సుమారు 12వేల కోట్లు ఆర్జించే అవకాశాలు ఉన్నాయి.వరల్డ్‌కప్ టైంలో విమాన టికెట్లు, హోటల్ రెంట్లు పెరిగాయి. ఇంకా సర్వీస్ ఛార్జీలను కూడా పెంచినట్లు తెలుస్తోంది. వరల్డ్‌కప్ వల్ల ద్రవ్యోల్బణం పెరిగే ఛాన్సు ఉందని నిపుణులు అంటున్నారు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో ద్రవ్యోల్బణం 0.15 శాతం నుంచి 0.25 శాతానికి పెరిగే ప్రమాదం ఉందంటున్నారు. టికెట్ల అమ్మకాలు, హోటళ్లు, రెస్టారెంట్లపై జీఎస్టీ వసూళ్లతో పన్ను రాబడి పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆర్థికవేత్తలు అంటున్నారు.

ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌ను అభివృద్ధి చేయడానికి అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ), వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, గతి శక్తి విశ్వవిద్యాలయ (జీఎస్వీ) భారతదేశ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ రంగాలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేయడానికి సంకల్పించాయి. ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) ప్రకారం, వివిధ రాష్ట్రాల్లోని వివిధ కేంద్రాలలో పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీకి సంబంధించిన కోర్సులు, పాఠ్యాంశాలను రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, పంపిణీ చేయడానికి జీఎస్వీ భారతదేశం అంతటా నోడల్ ఏజెన్సీగా ఉంటుంది.

కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ పీఎం గతిశక్తి మొత్తం ప్రపంచానికి ప్రణాళికా సాధనంగా మారుతుందని అన్నారు. లాజిస్టిక్స్ రంగంలో లాంఛనీకరణకు మార్గం సుగమం చేస్తూ లాజిస్టిక్స్ నిపుణుల నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని అందించే జీఎస్వీ ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు. నీతి ఆయోగ్, సిబిసి సహా 16కి పైగా కేంద్ర మంత్రిత్వ శాఖలు ఎంఒయుపై సంతకాలు చేశాయి. ప్రణాళిక, అమలు; నిర్మాణాత్మక ప్రత్యేక అభివృద్ధి; సామర్థ్యం పెంపుదల దిశగా ఇది పని చేస్తుంది.

ఇది లాజిస్టిక్స్ ఖర్చు తగ్గడానికి, సమర్థవంతమైన లాజిస్టిక్స్, పోటీ వ్యాపార పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి దారితీసే పీఎం గతిశక్తి విధానానికి విద్యాపరమైన శక్తిని తీసుకువస్తుందని శ్రీ గోయల్ చెప్పారు. ఇది అమృత్ కాల్ కు మంచి దిశనిచ్చే చర్య అని అన్నారు. ఈ ఎంఓయూ భారత్ లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుందని చెప్పారు. ఇది సమగ్ర లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి ఊపు నిస్తూ విశ్వగురువుగా మారడానికి భారత్ ప్రయాణాన్ని ఆరంభించడానికి మార్గం వేస్తుంది.

కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి, గతి శక్తి విశ్వవిద్యాలయ ఛాన్సలర్, శ్రీ అశ్విని వైష్ణవ్, రైల్వే, మెట్రో, హై–స్పీడ్ రైల్వేలపై పరిశ్రమ దృష్టి సారించిన ఇన్వెస్టేషన్ ఆధారిత విశ్వవిద్యాలయం కోర్సులను అందించే ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. నిర్దిష్ట పరిశ్రమ/రంగం కోసం కేంద్రీకృత కార్యక్రమాల అభివృద్ధిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఉదాహరణకు, ట్రాక్స్ టెక్నాలజీ, రైల్–వీల్ ఇంటరాక్షన్, థర్మోడైనమిక్స్, సిగ్నలింగ్ సిస్టమ్‌లు మొదలైన వాటిపై దృష్టి సారించడంతో సహా రైల్వేపై ఐదు కోర్సులు అభివృద్ధి చేశారు. జీఎస్వీ లో అందించే ఫోకస్డ్ కోర్సులు విద్యార్థులను భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌కు సిద్ధం చేస్తాయి– 15000 మంది విద్యార్థులు దీనిలో శిక్షణ పొందుతారు. విమానయాన పరిశ్రమలో హామీ ఉద్యోగాలు పొందడానికి. జీఎస్వీ భారతీయ నైపుణ్యాభివృద్ధి అవసరాలను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా నిర్ధారిస్తుంది.

ఎంఓయుపై గతి శక్తి విశ్వవిద్యాలయ వైస్–ఛాన్సలర్, ప్రొఫెసర్ మనోజ్ చౌదరి, లాజిస్టిక్స్ విభాగం జాయింట్ సెక్రటరీ, శ్రీ ఇ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రులు పీయూష్ గోయల్, అశ్విని వైష్ణవ్ సమక్షంలో సంతకాలు చేశారు.

కళాశాలని దేవాలయంలా భావించాలి–లిల్లీ మేరి

సిద్దిపేట అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కళాశాల పరిసరాలను దేవాలయముల తీర్చిదిద్దుకుంటే రోగులకు సేవ చేసిన భాగ్యం కలుగుతుందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ' స్వచ్ఛతా హి సేవలో' భాగముగా కళాశాలలో శ్రమదానం చేశారు. గాంధీ జయంతి సందర్భంగా అది మహాత్మానికి స్వచ్ఛంజలి అవుతుందని, ఈరోజు స్వచ్ఛతపై దేశం మొత్తం దృష్టి పెట్టిందని లిల్లీ మిరి అన్నారు. నేడు భారత ప్రభుత్వ పిలుపుమేరకు పలువురికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సీఎంలు, పలు రంగాల ప్రముఖుల నుంచి విద్యార్థుల వరకు అన్ని రంగాల ప్రజలు చేపురులు పెట్టి స్వచ్ఛతాహి సేవలో పాల్గొన్నారు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు. ముందుగా అధ్యాపకులు కళాశాల పరిసరాలను శుభ్రం చేసి సిబ్బందితో కలిసి గడ్డి మొక్కలను తీసివేశారు. ప్రతి ఒక్కరూ తమ కళాశాలను తన సొంత ప్రాంతాలుగా భావించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమమునకు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

సిక్కింలో పరిస్థితిని సమీక్షించిన నేషనల్ సంక్షోభ నివారణ కమిటీ (ఎన్సిఎంసి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:క్యాబినెట్ సెక్రటరీ శ్రీ రాజీవ్ గౌబా అధ్యక్షతన నేషనల్ సంక్షోభ నివారణ కమిటీ (ఎన్సిఎంసి) నిన్న సమావేశమై సిక్కింలో పరిస్థితిని సమ

భారతీయ వైమానిక దళానికి రెండు సీట్ల ఎల్‌సిఎ తేజస్‌ను అందించిన రక్షణ శాఖ సహాయమంత్రి అజయ్ భట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:రక్షణ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ పయనానికి ప్రతీకగా ఎల్‌సిఎ తేజస్ నిలుస్తుందని రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ పేర్కొన్నారు. దేశం విదేశీ విమానాలపై ఆధారపడటాన్ని తగ్గించాలన్న నిబద్ధతకు ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా ఉండటమే కాక స్వావలంబిత భారత దేశానికి కరదీపికగా ఈ కార్యక్రమం నిలుస్తోందన్నారు. బెంగళూరులో 04 అక్టోబర్ 2023న భారత వైమానిక దళానికి రెండు సీట్లు కలిగిన ఎల్‌సిఎ తేజస్‌ను అందచేసే కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

ఎల్‌సిఎ తేజస్ కార్యక్రమం తిరుగులేని నిబద్ధత, ఆవిష్కరణల స్ఫూర్తినిచ్చే విజయగాథ అని రక్షణ శాఖ సహాయమంత్రి పేర్కొన్నారు. భారత వైమానిక దళంలో ప్రపంచ స్థాయి దేశీయ యుద్ధవిమానాన్ని సమకూర్చాలన్న స్వప్నంలో ఎల్‌సిఎ తేజస్ విమానం పాదుకుని ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మొదటి నుంచీ తాహతుకు మించిన ప్రయత్నమని చాలామంది భావించారని, కానీ ఈ కార్యక్రమానికి దోహదం చేసిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎడిఎ) డిఆర్‌డిఒ ల్యాబ్స్, సిఇఎంఐఎల్‌ఎసి, డిజిఎక్యూఎ, పిఎస్‌యులు, ఐఎఎఫ్ సహా లెక్కలేనన్ని ఇతర సంస్థలు, వ్యక్తులు దేశ ప్రయోజనాలు మొదట వస్తే ఏదీ అసాధ్యం కాదని రుజువు చేస్తూ, ఈ ముఖ్యమైన కారణాన్ని పూర్తి చేసేందుకు ఈ సంస్థలు కలిసి వచ్చాయని అన్నారు.

ఎల్‌సిఎ తేజస్ కార్యక్రమ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, దేశం అత్యాధునిక యుద్ధ విమానాలను నిర్మించడంలో అవసరమైన పరిజ్ఞానాన్ని పొందిందని, ఏరోస్పేస్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసి, పెంపొందించిందని రక్షణ శాఖ సహాయమంత్రి పేర్కొన్నారు. భారతదేశంలో ఏరోస్పేస్ పరిశ్రమ, బలమైన రక్షణ పరిశ్రమ వృద్ధిని ఎల్‌సిఎ తేజస్ అభివృద్ధి పెంపొందించిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వివిధ అంశాలకు సహకరించిన లెక్కలేనన్ని చిన్న, మధ్య తరహా సంస్థలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యం కలిగిన కార్మికులకు ఇది అవకాశాలను సృష్టించిందని పేర్కొన్నారు.

హెచ్ ఎఎల్ ఉత్పత్తి చేసిన రెండు సీట్ల ఎల్‌సిఎ తేజస్ తొలి శ్రేణి అత్యాధునిక సాంకేతికత, చురుకుదనం, బహుముఖ ప్రజ్ఞతో కూడినది. ఇది ఐఎఎఫ్ పైలట్లకు తగిన శిక్షణను అందిస్తుందన్నారు. ఇప్పటికే ఐఎఎఫ్ 83 ఎల్‌సిఎల కోసం హెచ్ఎఎల్‌కు ఆర్డర్ ఇచ్చింది.

ఎయిర్‌స్టాఫ్ అధిపతి ఎయిర్ మార్షల్ వివేక్ రామ్ చౌధరి, హెచ్ఎఎల్ సిఎండి శ్రీ అనంతకృష్ణన్‌జీ, ఎడిఎ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిరీష్ ఎన్ దేవ్‌ధరే, సిఇఎంఐఎల్‌ఎసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ ఎపివిఎస్ ప్రసాద్, ఎయిర్ స్టాఫ్ (డిసిఎఎస్) డిప్యూటీ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

18 నెలల్లో 50 ద్వైపాక్షిక ఏకకాల కోక్లియర్ ఇంప్లాంట్లు నిర్వహించి ఆర్మీ హాస్పిటల్ (ఆర్ & ఆర్) చరిత్ర సృష్టించింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:ఢిల్లీ కాంట్‌లోని ఆర్మీ హాస్పిటల్ (ఆర్ ఆర్)లో చెవి, ముక్కు మరియు గొంతు విభాగం (ఈ ఎన్ టీ) గత 18 నెలల్లో 50 ద్వైపాక్షిక ఏకకాల కోక్లియర్ ఇంప్లాంట్‌లను నిర్వహించి దేశంలోనే అనేక విజయవంతమైన ఇంప్లాంట్‌లను పూర్తి చేసినఏకైక ప్రభుత్వ ఆసుపత్రిగా అవతరించింది.

కోక్లియర్ ఇంప్లాంట్ అనేది ఒక అధునాతన వైద్య పరికరం, ఇది వినికిడి-వైకల్యం ఉన్న రోగులను దాని ద్వారా వినేలా చేయడం ద్వారా ప్రధాన స్రవంతిలోకి రావడానికి వీలు కల్పిస్తుంది. పరికరాల ధర ఎల్లప్పుడూ ఆందోళన కలిగిస్తుంది, దీని చేరువ పరిమితం అయ్యింది . ప్రభుత్వ నిధులతో నిర్వహించే చాలా కార్యక్రమాలలో పిల్లలకు ఒక కోక్లియర్ ఇంప్లాంట్ మాత్రమే లభిస్తుంది. రెండు చెవుల్లో వినడం వల్ల కలిగే ప్రయోజనం చాలా ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదన్న విషయం సాయుధ దళాల వైద్య సేవలు త్వరగా గ్రహించాయి.

సాయుధ దళాలలో వినికిడి లోపం ఉన్న రోగులకు కోక్లియర్ ఇంప్లాంట్ విధానం మార్చి 2022లో సవరించబడింది. ఏకకాలంలో ద్వైపాక్షిక (రెండు చెవుల్లో) ఇంప్లాంట్లు చేర్చబడ్డాయి. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా వైద్య ప్రమాణాలను తీసుకురావడం దేశంలో ఇదే మొదటి విధానం.

డిజి ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ లెఫ్టినెంట్ జనరల్ దల్జిత్ సింగ్ మరియు డిజిఎంఎస్ (ఆర్మీ) లెఫ్టినెంట్ జనరల్ అరిందమ్ ఛటర్జీ ఆర్మీ హాస్పిటల్ (ఆర్ అండ్ ఆర్)ని అభినందించారు అలాగే ఇన్‌స్టిట్యూట్‌కి మరెన్నో అవార్డులు రావాలని ఆకాంక్షించారు.

ఆర్మీ హాస్పిటల్ (ఆర్ ఆర్) సాయుధ దళాల అత్యున్నత హాస్పిటల్, ప్రస్తుతం ఇది ఈ ఎన్ టీ మరియు తల మెడ ఆంకోసర్జరీలో నిపుణుడైన లెఫ్టినెంట్ జనరల్ అజిత్ నీలకంఠన్ నేతృత్వంలో ఉంది.

డెహ్రాడూన్‌లో 4వ ఈఎంఆర్ఎస్ నేషనల్ కల్చరల్ & లిటరరీ ఫెస్ట్ మరియు కళా ఉత్సవ్- 2023ని ప్రారంభించిన శ్రీ అర్జున్ ముండా

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:3 అక్టోబర్ 2023న డెహ్రాడూన్‌లో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామి సమక్షంలో 4వ ఈఎంఆర్ఎస్ నేషనల్ కల్చరల్ ఉ లిటరరీ ఫెస్ట్ మరియు కళా ఉత్సవ్- 2023ని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా ప్రారంభించారు.కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ ఈఎన్ టిఎస్) ద్వారా నిర్వహించబడింది. ఉత్తరాఖండ్‌లోని ఏకలవ్య విద్యాలయ సంగతన్ సమితి (ఈవిఎస్ఎస్) ద్వారా డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

వివిధ రంగాలలో తమకు ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి గిరిజన విద్యార్థులకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్) కల్చరల్ ఫెస్ట్ జాతీయ వేదికను అందిస్తుంది. ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో (అక్టోబర్ 3 - 6) 22 రాష్ట్రాల నుండి 2000 మంది గిరిజన విద్యార్థులచే ప్రదర్శనలు ఇవ్వబడతాయి. ఈ ఉత్సవంలో నృత్యం మరియు పాటల ప్రదర్శనలు మొదలుకుని క్విజ్ మరియు దృశ్య కళల వరకు 20కి పైగా ఈవెంట్‌లు నిర్వహించబడతాయి. అలాగే గిరిజన సాంస్కృతిక ప్రదర్శనల కోసం వివిధ రాష్ట్రాల నుండి స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.

పిల్లలు మరియు ఉపాధ్యాయులు ఒకరినొకరు కలుసుకోవడానికి, అర్థం చేసుకోవడానికి మరియు ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోదీ యొక్క 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' దృక్పథాన్ని నెరవేర్చడానికి దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతుల గురించి తెలుసుకోవడానికి ఈఎంఆర్ఎస్ అవకాశం కల్పిస్తుందని శ్రీ అర్జున్ ముండా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మీకు స్ఫూర్తిని ఇస్తాయని, మీ స్వంత సంస్కృతితో పాటు దేశంలోని వివిధ మూలల్లో నివసిస్తున్న గిరిజన వర్గాల గొప్ప సంప్రదాయాల గురించి తెలుసుకునే మంచి అవకాశాన్ని ఇస్తాయని తాను నమ్ముతున్నానని శ్రీ అర్జున్ ముండా చెప్పారు.

ఉత్తరాఖండ్‌లోని గిరిజనుల విభిన్న సంప్రదాయాలు మరియు సంస్కృతిని మరియు రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా శ్రీ పుష్కర్ సింగ్ ధామి హైలైట్ చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎం/ఓ గిరిజన వ్యవహారాల జాయింట్ సెక్రటరీ మరియు ఎన్ఈఎస్టిఎస్ డాక్టర్ నావల్ జిత్ కపూర్ ఈఎంఆర్ఎస్ పథకం గురించి వివరించారు.ప్రారంభ వేడుకలో ఉత్తరాఖండ్‌లోని గిరిజన సంఘాలు మరియు ఈఎంఆర్ఎస్ విద్యార్థుల నుండి అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

'ఈఎంఆర్ఎస్ నేషనల్ కల్చరల్ ఫెస్ట్' అనేది ఈఎంఆర్ఎస్‌లలో విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు ప్రతి సంవత్సరం అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే కార్యక్రమం. ఎన్ఈఎస్టిఎస్ భారతదేశంలోని షెడ్యూల్డ్ తెగల కోసం ఈఎంఆర్ఎస్‌లను అమలు చేస్తోంది. ఈఎంఆర్ఎస్ పథకం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన కార్యక్రమాలలో ఒకటి. గిరిజన విద్యార్థులు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను పొందేలా చూసేందుకు 2018-19 సంవత్సరంలో పునరుద్ధరించబడింది.

నాగర్నార్ వద్ద 'ఎన్ఎండిసి' స్టీల్ లిమిటెడ్ స్టీల్ ప్లాంట్ జాతికి అంకితం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, జగదల్‌పూర్ లలో దాదాపు రూ.27,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి పథకాలను జాతికి అంకితం చేయడంతోపాటు మరికొన్నిటికి శంకుస్థాపన చేశారు. వీటిలో బస్తర్ జిల్లాలోని నాగర్నార్ వద్ద రూ.23,800 కోట్ల విలువైన 'ఎన్ఎండిసి' స్టీల్ లిమిటెడ్ స్టీల్ ప్లాంటుసహా పలు రైలు-రహదారి ప్రాజెక్టులున్నాయి. వీటితోపాటు తారోకీ-రాయ్‌పూర్ 'డెమూ' రైలును ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ- దేశంలోని ప్రతి రాష్ట్రం, ప్రతి జిల్లా, ప్రతి గ్రామం

అభివృద్ధి చెందితేనే వికసిత భారతం కల సాకారం కాగలదని స్పష్టం చేశారు. ఈ దిశగా సంకల్పించిన కార్యక్రమాలను పూర్తిచేయడంలో భాగంగా దాదాపు రూ.27,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శ్రీకారం చుట్టామని, ఇందుకుగాను రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని పేర్కొన్నారు.

వికసిత భారతం కోసం భౌతిక, సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలన్నీ భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా రూపుదిద్దుకోవాలని ప్రధానమంత్రి చెప్పారు. ఈ ఏడాది దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10 లక్షల కోట్లు కేటాయించామని, మునుపటితో పోలిస్తే ఇది ఆరు రెట్లు అధికమని ఆయన వెల్లడించారు. రైలు, రోడ్డు, విమాన, విద్యుత్ ప్రాజెక్టులతోపాటు రవాణా, పేదలకు ఇళ్లు, విద్యా, ఆరోగ్య సంరక్షణ సంబంధిత రంగాల్లోనూ ఉక్కుకుగల ప్రాముఖ్యాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. ఉక్కు ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధం చేయడానికి గడచిన తొమ్మిదేళ్లలో ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. తద్వారా "అతిపెద్ద ఉక్కు ఉత్పాదక రాష్ట్రంగా ఛత్తీస్‌గఢ్ ఎనలేని ప్రయోజనం పొందుతోంది" అన్నారు. ఈ మేరకు అత్యంత ఆధునిక ఉక్కు కర్మాగారాల్లో ఒకదాన్ని ఇవాళ నాగర్నార్‌లో ప్రారంభించిన సందర్భంగా ప్రధాని వివరించారు.

ఈ ప్లాంటులో ఉత్పత్తయ్యే ఉక్కు దేశవ్యాప్తంగా మోటారు వాహన, ఇంజినీరింగ్, రక్షణ తయారీ తదితర రంగాలకు కొత్త శక్తినిస్తుందని ఆయన చెప్పారు. "బస్తర్లో తయారయ్యే ఉక్కు మన సైన్యాన్ని బలోపేతం చేస్తుంది. అంతేకాకుండా రక్షణ ఎగుమతులకూ ఉత్తేజమిస్తుంది" అని శ్రీ మోదీ అన్నారు. ఈ స్టీల్ ప్లాంటువల్ల బస్తర్, దాని పరిసర ప్రాంతాల్లోని సుమారు 50,000 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు. మొత్తంమీద "బస్తర్ వంటి ఆకాంక్షాత్మక జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నందున నేపథ్యంలో ఈ కొత్త ఉక్కు కర్మాగారం మరింత ఊపునిస్తుంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వ నిశితంగా దృష్టి సారించిందని, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పరిధిలో ఆర్థిక కారిడార్, ఆధునిక రహదారులు ఇందుకు నిదర్శనమని ప్రధానమంత్రి చెప్పారు. రైల్వే బడ్జెట్‌కు సంబంధించి 2014తో పోలిస్తే ఛత్తీస్‌గఢ్‌కు కేటాయింపులు నేడు 20 రెట్లు పెరిగాయని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్యానంతరం దశాబ్దాల తర్వాత తారోకీ ప్రాంతానికి కొత్త రైలుమార్గం కానుకగా లభించిందని చెప్పారు. ఈ మేరకు కొత్త 'డెమూ' రైలు తారోకీని దేశ రైలుమార్గాలతో అనుసంధానించిందని పేర్కొన్నారు. దీనివల్ల తారోకీ నుంచి రాష్ట్ర రాజధానికి రాయ్‌పూర్‌కు ప్రయాణం సులువు కాగలదని తెలిపారు. అలాగే జగదల్‌పూర్-దంతవాడ మార్గంలో రైలుమార్గం డబ్లింగ్ ద్వారా ప్రయాణ సౌలభ్యం కలగడంతోపాటు రవాణా వ్యయం కూడా తగ్గుతుందని వివరించారు.

రాష్ట్రంలో రైలుమార్గాల విద్యుదీకరణ పనులు 100 శాతం పూర్తికావడంపై ప్రధాని హర్షం ప్రకటించారు. ఛత్తీస్‌గఢ్‌లో నేడు వందే భారత్ రైలు కూడా నడుస్తోందని గుర్తుచేశారు. "అమృత భారత్ స్టేషన్ యోజన' కింద రాష్ట్రంలో 30కిపైగా స్టేషన్ల ఉన్నతీకరణ చేపట్టబడింది. వీటిలో

ఇప్పటికే ఏడింటి పునర్నవీకరణకు శంకుస్థాపన చేశారు. అలాగే బిలాస్‌పూర్, రాయ్‌పూర్, దుర్గ్ సహా ఇవాళ జగదల్‌పూర్ స్టేషన్ కూడా ఈ జాబితాలో చేర్చబడింది" అని ప్రధాని తెలిపారు. "ఈ స్టేషన్లో ప్రయాణిక సౌకర్యాలు కూడా ఉన్నతీకరించబడతాయి. దీంతో రాబోయే రోజుల్లో జగదల్పూర్ స్టేషన్ నగర ప్రధాన కూడలిగా మారుతుంది. గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని 120కిపైగా స్టేషన్లలో ఉచిత వై-ఫై సదుపాయం కూడా కల్పించబడింది" అని ఆయన గుర్తుచేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఇవాళ ప్రారంభించిన ప్రాజెక్టులు రాష్ట్ర ప్రగతిని మరింత వేగిరపరుస్తాయని పేర్కొంటూ- "ఛత్తీస్గఢ్ ప్రజా జీవన సౌలభ్యం కోసం ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తోంది" అని శ్రీ మోదీ చెప్పారు. తదనుగుణంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటుసహా ఉపాధి అవకాశాలు అందివస్తాయని తెలిపారు. చివరగా- ఛత్తీస్‌గఢ్ ప్రగతి పయనానికి కేంద్ర ప్రభుత్వం తన మద్దతు కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. తద్వారా దేశ భవిష్యత్తును ఉజ్వలం చేయడంలో రాష్ట్రం తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రగతిపై శ్రద్ధతో రాష్ట్రానికి ప్రతినిధిగా ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తన ప్రసంగం ముగించారు. గవర్నంతోపాటు స్థానిక పార్లమెంటు సభ్యుడు శ్రీ మోహన్ మాండవి, తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

స్వయం సమృద్ధ భారతం దార్శనికతకు ఉత్తేజమిచ్చే దిశగా బస్తర్ జిల్లాలోని నాగర్నార్ వద్ద 'ఎన్ఎండిసి' స్టీల్ లిమిటెడ్ సంస్థ ఉక్కు ఉత్పత్తి కర్మాగారాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. మొత్తం రూ.23,800 కోట్లకుపైగా వ్యయంతో నిర్మించిన ఈ కొత్త ప్లాంటులో అత్యంత నాణ్యమైన ఉక్కు ఉత్పత్తి అవుతుంది. దీనికి అనుబంధంగా ఏర్పడేవే కాకుండా ఇతరత్రా సహాయక పరిశ్రమలలో వేలాది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ కర్మాగారంతో ప్రపంచ ఉక్కు పటంలో బస్తర్ ప్రముఖ స్థానం పొందుతుంది. అంతేకాకుండా ఈ ప్రాంత సామాజిక-ఆర్థిక ప్రగతికి ఊపు లభిస్తుంది.

దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుపై ప్రధాని దూరదృష్టికి అనుగుణంగా ఇవాళ ఛత్తీస్‌గఢ్‌లో అనేక రైలు ప్రాజెక్టుల శంకుస్థాపనతోపాటు కొన్నిటిని ఆయన జాతికి అంకితం చేశారు. ఈ మేరకు అంతాగఢ్-తారోకీ కొత్త రైలు మార్గంతోపాటు జగదల్‌పూర్-దంతేవాడ రైలుమార్గం డబ్లింగ్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. అలాగే బోరిదండ్-సూరజ్‌పూర్ రైలుమార్గం డబ్లింగ్ ప్రాజెక్టుకు, అమృత భారత స్టేషన్ యోజన కింద జగదల్‌పూర్ స్టేషన్ పునర్నవీకరణకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో స్వర్ణకార జీవితాలు స్వర్ణమయం

-ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్

తెనాలి అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటుచేసిన ముద్ర లోన్ వల్ల దేశంలో 12: 50 కోట్ల మందికి ఆరున్నర లక్షల కోట్ల పైగా రుణాలు అందజేసి కార్మిక కర్షక చిన్నా మధ్యతరగతి వ్యాపార వర్గాల వారికి అన్ని రకాలుగా భారత దేశ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ అండగా నిలిచారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం 1,62,000 కుటుంబాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం 152 యూనియన్ కలిగి 27 సంఘాల ద్వారా ద్వారా సుమారు 200 కోట్లు ఇప్పటికే ప్రధానమంత్రి ముద్ర లోన్లు ఇప్పించడం జరిగిందని స్థానిక సంఘాల పర్యవేక్షణలో ఈ లోన్లు చెల్లింపులు 97 శాతం ఈఎంఐలు చెల్లిస్తూ అగ్రభాగాన నిలిచామని రెండు చోట్ల కరోనా సమయంలో ఇబ్బందులు పడుతున్న సంఘాలకు రాష్ట్ర సంఘం బాసటగా నిలుస్తుందని బ్యాంకుల్లో అందరి గౌరవం పెరిగే విధంగా ఈఎంఐలు స్థానిక సంఘాల వారు బాధ్యతగా చూసుకొని సంఘ ప్రతిష్టను పెంచాలని దీనికి రాష్ట్ర సంఘం సహకరిస్తుందని కొత్తగా నవంబర్ 19న పీఎం మోడీజీ థాంక్స్ పేరుతో విశాఖలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం స్వర్ణ గర్జన కార్యక్రమంలో కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రివర్యులు శ్రీరాఃదాసు అధావాలే గారు చేతుల మీదుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ బ్యాంక్ ద్వారా ముద్ర కిషోర్ యోజన లోన్లు 26 జిల్లాల నూతన జిల్లాల స్వర్ణకార జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టుగా వేణుమాధవ్ చేశారు ఈ సందర్భంగా తెనాలి బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు రాజేష్ గారు మరియు దుర్గాప్రసాద్ గారితో స్థానిక లోన్ల విషయంపై సమీక్ష జరిపారు ఈ సందర్భంగా స్థానిక తెనాలి స్వర్ణకార సంఘం అధ్యక్షులు గొట్టిముక్కల కాశి ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని (పెచ్చింగ్)మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ గార్లకు రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పలు సూచనలు చేసి నూతనంగా లోన్ ప్రక్రియను మరికొద్ది రోజుల్లో ప్రారంభించవలసిందిగా తెలియజేశారు

తెలంగాణ రాష్ట్రం లో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం కోసం ఆమోదం

హైదరాబాద్, అక్టోబర్ 5:ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని పదమూడో షెడ్యూలు (2014 వ సంవత్సరపు సంఖ్య 6) లో తెలిపిన ప్రకారం తెలంగాణ రాష్ట్రం లోని ములుగు జిల్లా లో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్టం, 2009 లో సవరణ నిమిత్తం కేంద్రీయ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు, 2023 పేరిట పార్లమెంటు లో ఒక బిల్లు ను ప్రవేశపెట్టడాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని తెలిపింది.దీని కోసం 889.07 కోట్ల రూపాయల నిధుల ను సర్దుబాటు చేయడం జరుగుతుంది. క్రొత్త విశ్వవిద్యాలయం రాష్ట్రం లో ఉన్నత విద్య అవకాశాల ను పెంపు చేయడం తో పాటు ఉన్నత విద్య సంబంధి నాణ్యత ను మెరుగు పరచడం మాత్రమే కాకుండా ఉన్నత విద్య ను అందుకొనే దారుల ను విస్తరించడం, అలాగే రాష్ట్రం లో గిరిజనుల జనాభా కు మేలు చేయడానికి గాను గిరిజన కళలు, గిరిజన సంస్కృతి, ఇంకా గిరిజన సాంప్రదాయిక జ్ఞాన వ్యవస్థల లో బోధన పరమైన, ఇంకా పరిశోధన సంబంధమైన సదుపాయాల ను కూడా అందిస్తూ పురోగామి జ్ఞానానికి బాట ను పరచనుంది. ఈ క్రొత్త విశ్వవిద్యాలయం అదనపు సామర్థ్యాన్ని కల్పిస్తుంది; దీంతో పాటు ప్రాంతీయ అసమానతల ను తొలగించడానికి కూడాను పాటుపడుతుంది.

అక్టోబర్ 06 నుండి 15 వరకు 'దివ్య కళా మేళా'-2023 నిర్వహణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:దివ్యాంగుల సాధికారత విభాగం (దివ్యాంగజన్) దేశవ్యాప్తంగా దివ్యాంగులైన వారు తయారు చేసిన ఉత్పత్తులను మరియు హస్తకళను సాధారణ దివ్యాంగ పారిశ్రామికవేత్తలు/ కళాకారులను ప్రదర్శించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 'దివ్య కళా మేళా'ను 6-15 అక్టోబర్ 2023 వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ నిర్వహించబడనుంది. జమ్మూ మరియు కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు, హస్తకళలు, చేనేతలు, ఎంబ్రాయిడరీ వర్క్‌లు మరియు ప్యాకేజ్డ్ ఫుడ్‌తో సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దివ్యాంగులు తయారు చేసిన ఉత్సాహపూరితమైన ఉత్పత్తులు ఈ కార్యక్రమం సందర్శకులకు మనోహరమైన అనుభూతిని అందించనున్నాయి. ఇది పీడబ్ల్యూడీ/దివ్యాంగుల ఆర్థిక సాధికారత దిశగా డీఈపీడబ్ల్యూడీ యొక్క ప్రత్యేక చొరవ. దివ్య కళా మేళా దివ్యాంగజన్ (పీడబ్ల్యూడీ) యొక్క ఉత్పత్తులు మరియు నైపుణ్యాలను మార్కెటింగ్ చేయడానికి మరియు ప్రదర్శించడానికి ఒక పెద్ద వేదికను అందిస్తుంది. ఈ దివ్య కళా మేళా ఢిల్లీలో 2022లో ప్రారంభమైన తరువాత జరుగుతోన్న ఎనిమిదో మేళా. (తి) ఢిల్లీ, డిసెంబర్ 2022, (తితి) ముంబై, ఫిబ్రవరి 2023, (తితితి) భోపాల్, మార్చి 2023, (తిల) గౌహతి, మే 2023 (ఎ) నుండి ప్రారంభమయ్యే సిరీస్‌లో ఏడవది. ఇండోర్ జూన్ 2023 (ఎతి) జైపూర్ 29 జూన్-5 జూలై 2023 (లతితి) వారణాసి, 15-24 సెప్టెంబర్, 2023 (లతితితి) సికింద్రాబాద్, హైదరాబాద్ 6-15 అక్టోబర్, 2023లలో జరగనుంది. దాదాపు 20 రాష్ట్రాలు/యూటీల నుండి దాదాపు 100 మంది దివ్యాంగుల కళాకారులు/కళాకారులు మరియు వ్యవస్థాపకులు తమ ఉత్పత్తులు మరియు నైపుణ్యాలను ఈ మేళాలో ప్రదర్శిస్తారు. గృహాలంకరణ ఉ జీవనశైలి, దుస్తులు, స్టేషనరీ మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్యాక్ చేయబడిన ఆహారం మరియు సేంద్రీయ ఉత్పత్తులు, బొమ్మలు ఉ బహుమతులు, వ్యక్తిగత ఉపకరణాలు - ఆభరణాలు, క్లచ్ బ్యాగ్‌లు వంటి క్యాటగిరీలలో ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంటాయి. ఇది అందరికీ 'స్థానికతకు గొంతుకలపడం' చేయడానికి ఒక అవకాశంగా ఉంటుంది. దివ్యాంగ్ హస్త కళాకారులు వారి అదనపు సంకల్పంతో తయారు చేసిన ఉత్పత్తులను చూడవచ్చు/ కొనుగోలు చేయవచ్చు. 10 రోజుల 'దివ్య కళా మేళా', సికింద్రాబాద్, హైదరాబాద్ ఉదయం 10.00 గంటల నుండి తెరవబడుతుంది. రాత్రి 10.00 గంటల వరకు దివ్యాంగ కళాకారులు మరియు ప్రసిద్ధ నిపుణుల ప్రదర్శనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల శ్రేణిని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 6వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రి డా. వీరేంద్ర కుమార్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పలువురు ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ కాన్సెప్ట్‌ను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ భారీ ప్రణాళికలను కలిగి ఉంది, ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 'దివ్య కళా మేళా' నిర్వహించబడుతోంది. 2023-2024లో మొత్తం 12 నగరాల్లో ఈవెంట్ నిర్వహించబడుతుంది.

ఛాలెంజర్స్ యూత్ మానవ ధాతృత్వానికి నిదర్శనం

మహబూబాబాద్, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామస్తుడు చెంగిచెర్ల గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం బొంత వెంకటేష్ కాంట్రాక్టు పనులకు సంబంధించిన బిల్లులు రాలేదని మనస్తాపం చెంది మృతి చెంద

నవ జ్యోతి యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా అధ్యక్షుడుగా వేముల వెంకటేష్

రాజేంద్రనగర్ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా అధ్యక్షుడు గా వేముల వెంకటేష్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, వేముల వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాతా పోచమ్మ ఆలయ కమిటీ పీర్లగూడెం జంగయ్య, శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం మాజీ అధ్యక్షులు వేముల రమేష్, కెమెరా బాబు, కొమ్మెర సాయి, వేముల జగదీష్, వేముల రాజేష్, మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం.. విప్ బాల్క సుమన్

ఆదిలాబాద్,అక్టోబర్ 5:చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. చెన్నూరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంతో పాటు మరో రెండు నూతన మండలాలు ఏర్పాటు చేస్తామని గతంలో వాగ్దానం చేశామన్నారు.

ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో బుధవారం చెన్నూరును రెవెన్యూ డివిజన్ గా చెన్నూరు మండలంలోని అస్నాద్, కొటపెల్లి మండలం పారుపెల్లి గ్రామాలను నూతన మండలాలుగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను మహిళలకు, క్రీడాకారులకు క్రీడా కిట్లను అందజేశారు.

16% వృద్ధి సాధించి 2023 సెప్టెంబర్‌లో 67.21 మిలియన్ టన్నులకు చేరిన మొత్తం బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:బొగ్గు మంత్రిత్వ శాఖ 2023 సెప్టెంబర్ నెలలో మొత్తం బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలనమోదు చేసింది.దేశంలో సెప్టెంబర్ నెలలో 67.21 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. అంతకుముందు సంవత్సరం ఇదే నెలలో 58.04 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. బొగ్గు ఉత్పత్తి 15.81% మేరకు పెరిగింది. బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా లిమిటెడ్ (అఎఒ) 12.63% వృద్ధి నమోదు చేసింది. 2022 సెప్టెంబర్ లో 45.67 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన కోల్ ఇండియా 2023 సెప్టెంబర్ నెలలో 51.44 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం (సెప్టెంబర్ 2023 వరకు)లో 428.25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది 2022-23 లో ఇదే కాలంలో 382.16 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది బొగ్గు ఉత్పత్తి 12.06 % పెరిగింది.

బొగ్గు పంపిణీ సెప్టెంబర్ 2023లో గణనీయమైన వృద్ధి సాధించింది,సెప్టెంబర్ నెలలో 70.33 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగింది. 2022 సెప్టెంబర్ నెలలో 61.10 మిలియన్ టన్నుల బొగ్గురవాణా జరిగింది. గత ఏడాది సెప్టెంబర్ నెలలో జరిగిన పంపిణీతో పోల్చి చూస్తే ఈ ఏడాది బొగ్గు పంపిణీ 15.12% మేరకు పెరిగింది. బొగ్గు పంపిణీలో కోల్ ఇండియా లిమిటెడ్ (అఎఒ) అత్యుత్తమ పనితీరు కనబరిచింది. 2023 సెప్టెంబర్ నెలలో కోల్ ఇండియా లిమిటెడ్ 55.06మిలియన్ టన్నుల బొగ్గు పంపిణీ చేసింది. 2022 సెప్టెంబర్ నెలలో జరిగిన 48.91మిలియన్ టన్నుల బొగ్గు రవాణాతో పోల్చి చూస్తే 12.57% వృద్ధిని సూచిస్తుంది. సంచిత బొగ్గు పంపిణీ (సెప్టెంబర్ 2023 వరకు) 10.96% వృద్ధి నమోదు చేసింది. 20'22-23 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు 416.64మిలియన్ టన్నుల బొగ్గురవాణా జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు 462.32మిలియన్ టన్నుల బొగ్గు రవాణా అయ్యింది.

ఉత్పత్తి, పంపిణీ, నిల్వ స్థాయి గణనీయంగా పెరగడంతో బొగ్గు రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. ప్రభుత్వ రంగాల్లో ఉన్న బొగ్గు ఉత్పత్తి సంస్థలు చిత్తశుద్ధితో పనిచేసి ఉత్పత్తి ఎక్కువ చేసి బొగ్గు రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరాల మేరకు బొగ్గు రవాణా చేయడానికి దేశంలో పటిష్ట సరఫరా వ్యవస్థ అమలులో ఉంది.

స్థిరమైన బొగ్గు ఉత్పత్తి , పంపిణీ చేయడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ చర్యలు అమలు చేస్తోంది. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఇంధన రంగానికి అవసరమైన బొగ్గు సరఫరా చేయడానికి మంత్రిత్వ శాఖ పటిష్ట చర్యలు అమలు చేస్తోంది.

భారతదేశ అభివృద్ధిలో "హరిత ఆర్థిక వ్యవస్థ" పాత్ర కీలకంగా ఉంటుంది.. కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:భారతదేశ అభివృద్ధిలో 'హరిత ఆర్థిక వ్యవస్థ" పాత్ర కీలకంగా ఉంటుంది అని కేంద్ర శాస్త్ర సాంకేతిక, ప్రధాన మంత్రి కార్యాలయంలో సహాయ మంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ మంత్రిత్వ శాఖ, అణు శక్తి శాఖ, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

"గ్రీన్ రిబ్బన్ ఛాంపియన్స్" సదస్సు సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రారంభం నుంచి పరిశ్రమ రంగం అంకుర సంస్థలు, పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ' గ్రీన్ ఫైనాన్సింగ్ రంగంలో పరిశ్రమలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. పరిశ్రమల సహకారం లేకుండా ఒక నిర్దిష్ట స్థాయికి మించి ముందుకు సాగలేరని నా అభిప్రాయం," అని మంత్రి పేర్కొన్నారు.

రాబోయే కాలంలో బయో ఎకానమీ జీవనోపాధికి అత్యంత లాభదాయకమైన వనరుగా మారుతుందన్న అభిప్రాయాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ వ్యక్తం చేశారు.

"2014లో భారతదేశ బయో ఎకానమీ కేవలం 10 బిలియన్ డాలర్లుగా ఉంది, నేడు అది 80 బిలియన్ డాలర్లకు చేరింది. కేవలం 8/9 సంవత్సరాల కాలంలో బయో ఎకానమీ 8 రెట్లు వృద్ధి సాధించింది. 2025 నాటికి వి125 బిలియన్లకు చేరే అవకాశం ఉంది' అని మంత్రి తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించిన అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఔఖీఈ) ద్వారా భారీగా ప్రభుత్వేతర వనరులు సమకూరుతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. తత్ఫలితంగా, ప్రభుత్వ ప్రైవేటు రంగాల మధ్య ఉన్న అంతరాలు తొలిగిపోయి భవిష్యత్ వృద్ధికి గొప్ప సమన్వయంతో పని చేయడానికి వీలవుతుంది అని ఆయన అన్నారు.

"నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఒక ఆలోచనల వేదికగా పని చేస్తుంది. అవసరాలు లేదా భవిష్యత్తు అంచనాల ఆధారంగా చేపట్టాల్సిన ప్రాజెక్ట్‌లు , నిధుల సమీకరణ అంశాలపై నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్ణయం తీసుకుంటుంది." అని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. శాస్త్రీయ విధానంలో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ పనిచేసి ఆవిష్కరణలు ప్రోత్సహిస్తుందని మంత్రి తెలిపారు.

ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాల్లో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ చట్టానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. 5 సంవత్సరాల కాలానికి నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ కు ప్రభుత్వం రూ.50,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేసింది. భారత దేశంలో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధన సంస్థలు , పరిశోధన అభివృద్ధి, ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణలను నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రోత్సహిస్తుంది.స్వచ్ఛమైన ఇంధన పరిశోధన ,వినూత్న ఆవిష్కరణలకు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సహకారం అందిస్తుంది. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ కు అవసరమైన నిధులలో 70% నిధులను ప్రభుత్వేతర వనరుల నుంచి సమీకరిస్తారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ తీసుకొచ్చిన గొప్ప విప్లవాలలో ఒకటి జాతీయ విద్యా విధానం, ఔఇఖ-2020. ఇది విద్యార్థులు తమ ఉన్నత చదువులను ఇంజినీరింగ్ నుండి హ్యూమానిటీస్‌కు మార్చడానికి మరియు వారి ఆప్టిట్యూడ్ ఆధారంగా వారి ఉన్నత చదువులను మార్చుకోవడానికి అనుమతిస్తుంది.

"ఇది మన జీవితంలోని ప్రతి రంగంపై, మన మానసిక శ్రేయస్సుపై కూడా ప్రభావం చూపుతుంది. నేను చెప్పినట్లుగా, పౌరులు లేదా యువత తమ జీవితమంతా తమ తల్లిదండ్రులచే పోషించబడిన 'తమ ఆకాంక్షల ఖైదీలుగా' జీవించరు, "అని అతను చెప్పాడు.

ఈనెల 15 నుంచి 23 వరకు తిరుపతి బ్రహ్మోత్సవాలు

తిరుపతి అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తిరుమలలో నిర్వహించనున్న శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను టీటీడీ వెల్లడించింది. ఈనెల 15 నుంచి 23 వరకు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల ఆరంభం నుంచి ముగింపు రోజు వరకు అష్టాదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలను రద్దు చేశారు. అర్జిత బ్రహ్మోత్సవ సేవ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను నిర్దేశిత వాహన సేవకు అనుతిస్తారు. 15న రాత్రి 7 నుంచి 9 గంటల వరకు పెద్ద శేష వాహనంపై శ్రీవారి ఊరేగింపుతో నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 23న శ్రీవారి చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయని టీటీడీ అధికారులు తెలిపారు.

ఇటలీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 21 మంది అక్కడికక్కడే దుర్మరణం

ఇటలీ అక్టోబర్ 5: ఇటలీలో ఘోర రోడ్డు ప్రమాదం.. సంభవించింది. అతి వేగంతో వచ్చిన ఓ బస్సు బ్రిడ్జిపై నుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా 21 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెనీస్‌లోని చారిత్రక ప్రాంతాలను సందర్శించి మాంటేరా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం వెనీస్ నుంచి మాంటేరాకు బస్సు బయల్దేరింది. రాత్రి 7 :30 గంటల ప్రాంతంలో వెనీస్ బ్రిడ్జిపైకి రాగానే అదుపుతప్పిన బస్సు కిందపడిపోయింది. 50 అడుగుల ఎత్తులో నుంచి ఒక్కసారిగా ఎలక్ట్రిక్ వైర్లపై పడటంతో బస్సులో నుంచి మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. బస్సు తగలబడటంతో అందులోని ప్రయాణికులకు కూడా మంటలు అంటుకున్నాయని తెలిపారు. ప్రమాద సమయంలో 40 మంది ప్రయాణికులు ఉండగా.. వారిలో ఇద్దరు పిల్లలు సహా 21 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో గాయపడినవారిని రెస్క్యూ సిబ్బంది స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే చాలామంది క్షతగాత్రులను కాలిపోయిన దశలోనే ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. దీంతో మరణాల సంఖ్య కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా, ప్రమాదానికి ముందు బస్సు డ్రైవర్ అస్వస్థతకు గురై ఉంటారని వెన్నీన్ నగర కౌన్సిలర్ రెనాటో బోరాసో తెలిపారు. ఇక బస్సు ప్రమాదంపై ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ గ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ నెల 6 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహారం ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఈ నెల 6 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని, రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 14 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల బతుకమ్మ చీరల పంపిణీని పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్రంలో యువతకు 18 వేల స్పోర్ట్స్ కిట్ల పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మీరు కుర్చీకి అతుక్కుపోయి పనిచేస్తారా?

-అయితే మీకు హృద్రోగ ముప్పు పొంచి ఉన్నట్టే!

హైదరాబాద్ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మీరు కుర్చీకి అతుక్కుపోయి పనిచేస్తారా? శారీరక శ్రమ అస్సలు చేయరా? అయితే మీకు హృద్రోగ ముప్పు పొంచి ఉన్నట్టే! దీర్ఘకాలిక వ్యాధులు దరిచేసే సమయం ఆసన్నమైనట్టే! వారానికి కనీసం 3 గంటలైనా ఫిజికల్ యాక్టివిటీ లేనివారికి దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు ఉంటుందని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) నిర్వహించిన తాజా అధ్యయనంలో తేలింది. గంటల తరబడి కుర్చీలకు పరిమితమయ్యే ఉద్యోగాలు చేసేవారు ఎక్కువ శాతం ఒత్తిడికి గురికావడంతో గుండెపోటు, డయాబెటిస్, హైబీపీ, బీపీ తోపాటు గుండె వ్యాధులు పెరుగుతున్నాయని తేల్చారు.

22 శాతం మంది మాత్రమే వ్యాయామం

ఐటీ, ఐటీయేతర ఉద్యోగుల జీవన శైలిని పరిశీలించిన ఎన్ఐఎన్ సైంటిస్టులు.. 22 శాతం మంది మాత్రమే శారీరక వ్యాయామాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు గుర్తించారు. మెజార్టీ జనాల్లో జీవక్రియలు నమస్యాత్మకంగా ఉన్నాయని, మెటబాలిక్ సిండ్రోమ్, హెడీఎల్, అధిక బరువు, బానపొట్ట వంటి సమస్యల బారిన పడుతున్నారని తేల్చారు. ఆడవారి కంటే మగవారిలో అధిక బరువు సమస్యలు ఉండగా.. మహిళల్లో పరిమితికి మించి ట్రైగ్లిజరైడ్స్ 150 మైక్రోగ్రాములు ఉన్నదని వెల్లడించారు.

కూర్చుంటే ప్రమాదమే..

ఎక్కువ గంటలపాటు కదలకుండా కూర్చొండి పోయేవారిలో జీవక్రియలు మందగిస్తున్నాయని, ప్రధానంగా జీర్ణనంబంధిత వ్యాధుల బారినపడుతున్నారని పరిశోధకులు గుర్తించారు.

కనీసం 8 గంటలపాటు పనిచేసేవారు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో శారీరక వ్యాయామాలు లేదా కదలికలు చేయడం వలన గుండె రక్తప్రసరణ మెరుగు పడటమే కాకుండా రక్తనాళాల్లో కొవ్వులు పేరుకుపోయే ప్రమాదం కొంత మేర తగ్గుతుందని సూచించారు.

కపిలేశ్వరస్వామికి 14 లక్షల విలువైన వెండి ఆభరణాలు

తిరుపతి, అక్టోబర్ 5: తిరుపతిలోని కపిలేశ్వరస్వామివారికి తిరుపతికి చెందిన సూర నరహరి, కుసుమ దంపతులు దాదాపు రూ.14 లక్షల విలువగల 16 కేజీల వెండితో తయారు చేసిన ఆభరణాలను సమర్పించారు. బుధవారం ఆలయంలో ఈ ఆభరణాలను దాతలు టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అర్చకులు పాల్గొన్నారు.

జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు నోటిపై చేసిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:భారత ప్రభుత్వం ఈరోజు నేషనల్ టర్మరిక్ బోర్డు రాజ్యాంగాన్ని నోటిఫై చేసింది. జాతీయ పసుపు బోర్డు దేశంలో పసుపు మరియు పసుపు ఉత్పత్తుల అభివృద్ధి మరియు పెరుగుదలపై దృష్టి సారిస్తుంది.

పసుపు సంబంధిత విషయాలపై జాతీయ పసుపు బోర్డు నాయకత్వాన్ని అందిస్తుంది. ఆ ప్రయత్నాలను పెంచడంతో పాటు పసుపు రంగం అభివృద్ధి మరియు వృద్ధిలో సుగంధ ద్రవ్యాల బోర్డు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలతో మరింత సమన్వయాన్ని సులభతరం చేస్తుంది.

పసుపు యొక్క ఆరోగ్య మరియు సంరక్షణ ప్రయోజనాలపై ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన ఆసక్తి ఉంది. ఈ నేపథ్యంలో పసుపుపై అవగాహన మరియు వినియోగాన్ని మరింత పెంచడానికి, ఎగుమతులను వృద్ధి చేయడానికి అంతర్జాతీయంగా కొత్త మార్కెట్‌లను అభివృద్ధి చేయడానికి, కొత్త ఉత్పత్తులలో పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు మన సంప్రదాయాలపై అభివృద్ధి చేయడానికి ఈ పసుపు బోర్డు ఉపయోగపడుతుంది. విలువ ఆధారిత పసుపు ఉత్పత్తులపై పరిజ్ఞానం తద్వారా ఎక్కువ ప్రయోజనాలను పొందడం కోసం పసుపు ఉత్పత్తిదారుల సామర్థ్యం పెంపుదల మరియు నైపుణ్యాభివృద్ధిపై ఇది ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. ఈ బోర్డు నాణ్యత మరియు ఆహార భద్రతా ప్రమాణాలను మరియు అటువంటి ప్రమాణాలకు కట్టుబడి ఉండడాన్ని కూడా ప్రోత్సహిస్తుంది.మానవాళికి పసుపు యొక్క పూర్తి సామర్థ్యాన్ని మరింత రక్షించడానికి మరింత ప్రయోజనకరంగా ఉపయోగించుకోవడానికి బోర్డు చర్యలు తీసుకుంటుంది.

పసుపు ఉత్పత్తిదారులకు మరింత శ్రేయస్సును అందించడానికి ఈ బోర్డ్ యొక్క కార్యకలాపాలు దోహదపడతాయి. ఈ రంగంపై వారి దృష్టి మరియు అంకితమైన శ్రద్ధ మరియు పొలాలకు దగ్గరగా ఉన్న పెద్ద విలువ జోడింపును కల్పిస్తుంది. ఇది సాగుదారులకు వారి ఉత్పత్తులకు మెరుగైన సాక్షాత్కారాన్ని అందిస్తుంది. పరిశోధన, మార్కెట్ డెవలప్‌మెంట్, పెరుగుతున్న వినియోగం మరియు విలువ జోడింపులో బోర్డ్ యొక్క కార్యకలాపాలు కూడా మన పెంపకందారులు మరియు ప్రాసెసర్‌లు అధిక-నాణ్యత పసుపు మరియు పసుపు ఉత్పత్తుల ఎగుమతిదారులుగా ప్రపంచ మార్కెట్‌లలో తమ అగ్రస్థానాన్ని కొనసాగించేలా చేస్తాయి.

ఈ బోర్డులో కేంద్ర ప్రభుత్వంచే నియమించబడే ఛైర్‌పర్సన్, ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఔషధాలు, వ్యవసాయం ఉ రైతు సంక్షేమం, వాణిజ్యం ఉ పరిశ్రమల శాఖలు, మూడు రాష్ట్రాల నుండి సీనియర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు (రొటేషన్ ప్రాతిపదికన) పరిశోధనలో నిమగ్నమైన జాతీయ/రాష్ట్ర సంస్థల ప్రతినిధులు, పసుపు రైతులు మరియు ఎగుమతిదారుల ప్రతినిధులు మరియు వాణిజ్య శాఖచే నియమించబడే కార్యదర్శి ఉంటారు.

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు మరియు ఎగుమతిదారు. 2022-23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నుల (ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 75% పైగా) ఉత్పత్తితో భారతదేశంలో 3.24 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పసుపు సాగు చేయబడింది. భారతదేశంలో 30 కంటే ఎక్కువ రకాల పసుపును పండిస్తారు మరియు ఇది దేశంలోని 20 రాష్ట్రాలలో పండిస్తారు. పసుపును ఎక్కువగా మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాలు ఉత్పత్తి చేస్తున్నాయి.

పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2022-23 సమయంలో 207.45 మిలియన్ యూఎస్‌డి విలువ చేసే 1.534 లక్షల టన్నుల పసుపు మరియు పసుపు ఉత్పత్తులను 380 కంటే ఎక్కువ ఎగుమతిదారులు ఎగుమతి చేశారు. బంగ్లాదేశ్, యూఏఈ, యూఎస్ఏ మరియు మలేషియా భారతీయ పసుపుకు ప్రముఖ ఎగుమతి మార్కెట్‌లు. బోర్డ్ యొక్క కేంద్రీకృత కార్యకలాపాలతో పసుపు ఎగుమతులు 2030 నాటికి యూఎస్‌డి 1 బిలియన్‌కు చేరుకుంటాయని అంచనా.

వైకుంఠధామం.. మూన్నాళ్ళ ముచ్చటేనా ? .. బీజేపీ నేత ధనపాల్

నిజామాబాద్, అక్టోబర్ 5: నిజామాబాద్ నగరంలో అర్సపల్లిలో గత రెండు నెలల క్రితం హడావిడి చేసి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన వైకుంఠ గ్రామం ఇప్పటి వరకు ప్రజలకు అందుబాటులోకి ఎందుకు తీసుకురాలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనపాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. గురువారం నిజామాబాద్ నగరంలోని అర్సపల్లిలో 14, 15వ డివిజన్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ స్థానిక అర్సపల్లి ప్రజలతో కలిసి వైకుంఠధామం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ? తూతూ మంత్రంగా పత్రికా ప్రకటనల కోసం ఎన్నికల సమయంలో ప్రజలకు ఏదో చేసినమని మాత్రమే వైకుంఠధామం ప్రారంభించడం జరిగిందన్నారు. కోట్ల రూపాయలతో ప్రారంభించినా ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు.

నిజామాబాద్ నగరంలో గణేష్ గుప్తా అభివృద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. అన్ని వైకుంఠధామాలకు తాళం వేసి ఉంచారన్నారు. వెంటనే వైకుంఠ ధామాలు తెరవాలన్నారు. లేకపోతే అన్ని వైకుంఠధామాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. గణేష్ గుప్తా దత్తత తీసుకున్న డివిజన్ లోనే ఈ పరిస్థితి ఉంటే మిగతా డివిజన్లలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కుల సంఘాలకు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడం కాదు.. వెంటనే వారికి డబ్బులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆర్మీ రమేష్ రంజిత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మెట్టు విజయ్, ఎర్రం సుధీర్, పంచ రెడ్డి శ్రీధర్, గోపిడి వినోద్ రెడ్డి, ఇల్లెందుల ప్రభాకర్, బూర్గుల వినోద్, బీజేపీ నాయకులు శివనూరి భాస్కర్, మట్టం పవన్, బట్టికారి ఆనంద్, పవన్ ముందడ, ఆశిష్ పల్నాటి కార్తీక్, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

డీఎస్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కరాండికర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:ఐఐటీ కాన్పూర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ అభయ్ కరాండీకర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) విభాగం నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ రాజేష్ గోఖలే నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రొఫెసర్ కరాండికర్ ఎలక్ట్రికల్ ఇంజినీర్. దేశంలో టెలికమ్యూనికేషన్స్ రంగానికి ఆయన చేసిన కృషికి గాను ఆయన ప్రసిద్ధి చెందారు. ఆయన సరసమైన గ్రామీణ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని ప్రారంభించడానికి "పొదుపు 5జీ నెట్‌వర్క్" భావనను అభివృద్ధి చేశారు. జాతీయ స్థాయి టెలికాం విధానాలలో చేర్చబడిన టెలికాం విధానం మరియు నిబంధనలకు సహకరించారు. అంతేకాకుండా, ఆయన టెలికమ్యూనికేషన్స్‌పై అనేక గ్లోబల్ స్టాండర్డైజేషన్ కార్యక్రమాలకు సహకారం అందించారు. ఈ తరహా సమూహానికి నాయకత్వం వహిస్తూ అతను టెలికాం స్టాండర్డ్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆఫ్ ఇండియా (టీఎస్డీఎస్ఐ)ని స్థాపించడంలో జాతీయ ప్రయత్నానికి నాయకత్వం వహించారు. ఇది వాటాదారుల భాగస్వామ్యంతో టెలికాం కోసం భారతదేశ ప్రమాణాల సంస్థ. ప్రొఫెసర్ కరాండికర్ ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి, ఐఐటీ బొంబాయిలో తన వృత్తిని ప్రారంభించాడు, తరువాత అతను డీన్ (ఫ్యాకల్టీ వ్యవహారాలు) అయ్యారు. ఆ తరువాత ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతిగా, ఐఐటీ బాంబే రీసెర్చ్ పార్క్ యొక్క మొదటి ప్రొఫెసర్-ఇన్‌ఛార్జ్ మరియు ఐఐటీ బొంబాయి కేంద్రం కంప్యూటర్ అధినేతగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత అతని స్వంత ఆల్మా మేటర్ అయిన ఎఐ కాన్పూర్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

ముదిరాజుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

-ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకురాలు నందిమల్ల నిర్మల ముదిరాజ్ పిలుపు

హైదరాబాద్ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈనెల తలపెట్టిన ముదిరాజుల ఆత్మగౌరవ సభ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకురాలు నందిమల్ల నిర్మల ముదిరాజ్ పిలుపునిచ్చారు. 8వ తేదీ సాయంత్రం మూడు గంటలకు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే ఈ ఆత్మగౌరవ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ముదిరాజులు కనీసం ఇంటికి ఒకరు చొప్పున హాజరై విజయవంతం చేసి ముజరాజుల ఐక్యతను చాటాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అసెంబ్లీ స్థానాల్లో ముదిరాజులకు కనీసం ఒక స్థానం కూడా కేటాయించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు.

భారత్‌కు మరో రెండు బంగారు పతకాలు

- క్వార్టర్స్‌లోనే వెనుతిరిగిన పీవీ సింధు

న్యూ ఢిల్లీ అక్టోబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో రెండు స్వర్ణం లభించింది. మహిళల టీమ్ కాంపౌండ్ విభాగంలో జ్యోతి సురేఖ వెన్నమ్, అదితి గోపిచంద్, పర్ణీత్ కౌర్‌తో కూడిన జట్టు ఫైనల్‌లో చైనీస్ తైపీపై 230-280 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. కాగా స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లో ఇండియన్ జోడి పాల్ సంధు, దీపికా పల్లికల్ గోల్డ్ మెడల్ గెలుచుకున్నది. దీంతో భారత్ ఖాతాలో 82 పతకాలు చేరాయి. ఇందులో 19 స్వర్ణాలు, 31 కాంస్యాలు, 32 రజత పతకాలు ఉన్నాయి.

కాగా, ఆర్చరీలో భారత్‌కు ఇది రెండో బంగారు పతకం. అంతకుముందు మిక్స్‌డ్ టీమ్ కాంపౌండ్ ఫైనల్‌లో ఓజాస్ డియోటల్, జ్యోతి సురేఖ జట స్వర్ణం సాధించింది. అదేవిధంగా సునీల్ కుమార్, గ్రెసొ జంట రజతం గెలుపొందింది.హోరాహోరీగా జరిగిన ఫైనల్లో మలేషియా జంట అజ్మన్, సైఫిక్ బిన్ కమల్‌ను ఓడించారు. బెస్ట్ ఆఫ్ త్రీ గేమ్స్‌లో.. ఇండియన్ జోడి సూపర్ గేమ్‌ను ప్రదర్శించింది. తొలి గేమ్‌లో 11-7 స్కోరుతో ప్రత్యర్థిపై దీపిక జోడి ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక రెండవ గేమ్ మాత్రం హోరాహోరీగా సాగింది.ఓ దశలో ఈజీగానే వెళ్తున్నట్లు కనిపించినా.. మలేషియా జోడీ చివర్లో జోరును పెంచింది. దీంతో రెండవ గేమ్ రసవత్తరంగా సాగింది. 11-10 స్కోరు తేడాతో రెండవ గేమ్‌ను గెలిచిన దీపిక జంట.. ఆసియా క్రీడల్లో చరిత్ర సృష్టించింది. ఇండియా ఖాతాలోకి మరో బంగార పతకం వెళ్లింది. ఈ సారి క్రీడల్లో ఇప్పటి వరకు ఇండియాకు 20 గోల్డ్ మెడల్స్ దక్కాయి.

నిరాశపరిచిన షట్లర్ పీవీ సింధు

ఇక షట్లర్ పీవీ సింధు నిరాశపరిచింది. బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్స్‌లో చైనాకు చెందిన హి బిన్‌జియావో చేతిలో 16-21, 12-21తో ఓడిపోయింది. బిన్‌జియావో విజృంభించడంతో మ్యాచ్ మొత్తం ఏకపక్షంగా సాగింది.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

- అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో బతుకమ్మ ఉత్సవాలు

కరీంనగర్, అక్టోబర్ 5 :(నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణ పరిధిలోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో గురువారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి హాజరై, శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అన్నారు. రాష్ట్ర సంస్కృతి ప్రతిభింబించేలా చాలా పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం ఒక ఆనవాయితిగా వస్తున్నదని, నేటికి ఆ ఆనవాయితిని కొనసాగించడం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. ప్రపంచంలో పలు దేశాలలో బతుకమ్మ పండుగను దేవీ ఆరాధనతో జరుపుకుంటారని చెప్పారు. తెలంగాణ పండుగలలో బతుకమ్మ చాలా ప్రాముఖ్యతను సంచరించుకున్నదని, దేశ విదేశాలలో కూడా ఈ పండుగకు అధిక ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు.

బతకమ్మకు ఇష్టమైన గౌరీమాతను గుమ్మడి పూలతో తయారు చేసి ఆ అమ్మవారి కృప సమాజ అభివృద్ధి పట్ల నిలుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రేమ అనురాగం చాలా వెల్లివిరిస్తాయని, ఎనిమిది రోజుల బతుకమ్మ వివిధ రకాల ప్రసాదాలతో ఆరాధించి, అమ్మ వారి ఆశీస్సులను అధికంగా ఉండేలా చేస్తారని తెలిపారు.

ప్రత్యేకంగా అమ్మవారి నవరాత్రోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమనిష్టాలతో, కఠినంగా ఉపవాసాలను పాటించి పూజా కైంకర్యాలను నిర్వహిస్తారన్నారు. అమ్మవారిని పది రోజులలో పది అవతారాలలో సుందరంగా అలంకరించి సపరివారంగా సుహాసినిలందరు సుందరంగా ప్రతిష్టాపన చేసి, శ్రీలలిత సహస్రనామ పారాయణ ద్వారా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో గొప్పగా నిర్వహించుకోవడం ఆ మాతా కృపా అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి బతుకమ్మ బతుకమ్మ ఉయాల్లో బంగారు బతకమ్మ ఉయాల్లో, ఊరూర వచ్చిందమ్మ బతుకమ్మ తెచ్చిందమ్మ ఆనందం, జాతరో జాతరో బతుకమ్మ జాతర నృత్యాలు చాలా ఆకర్షించాయి. ప్రత్యేకంగా ప్రాంగణంలో నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంభరం అంభరానంటింది. శమి పూజా, వాహన పూజ, ఆయుధ పూజ మరియు రావనాసుని వధ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. అదే విధంగా సుమారు 300 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కొలాట ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండల కేంద్రానికి చెందిన అక్కనపల్లి హరీష్ అనే యువకుడు పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించడం పట్ల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసి యువకుడిని ఘనంగా సన్మానించి శుభాకంక్షలు తెలియజేశారు..చందుర్తి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో గురువారం చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు అజ్జు భాయ్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగం సాధించిన హరీష్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు... ఈ సందర్భంగా అజ్జు భాయ్ మాట్లాడుతూ ...హరీష్ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం చందుర్తి గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు...నేటి యువత సమయాన్ని వృధా చేయకుండా హరీష్ ను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదువుతే ప్రభుత్వ ఉద్యోగంతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు... ఈ కార్యక్రమంలో చందుర్తి యువకులు పాల్గొన్నారు

అభివృద్ధే కాదు ఆధ్యాత్మికతలో ముందుండాలని ఇస్కాన్ ఆలయ నిర్మాణం - మంత్రి గంగుల

కరీంనగర్, అక్టోబర్ 5 :కరీంనగరాన్ని ఓ వైపు పర్యాటకంగా అభివృద్ధి చేస్తూనే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం హరే రామ హరే కృష్ణ, ఇస్కాన్ ప్రతినిధులతో మంత్రి గంగుల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగరానికి ఓ వైపు టిటిడి శ్రీవారి ఆలయం మరో వైపు ఇస్కాన్ ఆలయంతో నగరం ఆధ్యాత్మిక కేంద్రంగా వెల్లివిరియనున్నాయన్నారు మంత్రి గంగుల కమలాకర్. ప్రజల్లో ఆధ్యాత్మికత భక్తిభావం పెంపొందినప్పుడే భయం పెరిగి క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఇందుకోసం ప్రతి సంవత్సరం కరీంనగర్ లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్నామని దీంతో స్వామి వారే తిరుమల నుండి కరీంనగర్ కు తరలివచ్చి ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. ఇందుకోసం నగరంలో టిటిడి ఆధ్వర్యంలో గొప్ప క్షేత్రాన్ని నిర్మిస్తున్నామని ఇప్పటికే ఆలయ నిర్మాణం కోసం సిఎం కెసిఆర్ 10 ఎకరాల స్థలాన్ని కెటాయించగా ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నామన్నారు. మరో 15 రోజుల్లో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

కరీంనగర్ అభివృద్ధే కాదు నగరం ఆధ్యాత్మికతలో ముందుం డాలని ప్రజల్లో దైవభక్తిని పెంపొందించాలని ద్యామ్ పరిసర ప్రాంతంలో ఇస్కాన్ ఆలయ నిర్మాణానికి పూనుకున్నామన్నారు. ఇస్కాన్ ఆలయ నిర్మాణం కోసం సిఎం కెసిఆర్ 3 ఎకరాల స్థలాన్ని కెటాయించారని? ఇస్కాన్ వారిచే 20 కోట్లతో ఆలయ పనులను త్వరలోనే ప్రారంభించుకో నున్నామన్నారు. ఆలయ నిర్మాణం గురించి ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు ఈ నెల 7వ తేది శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ చౌక్ నుండి ఆలయాన్ని నిర్మించే ప్రతిపాదిత స్థలం వరకు హరే రామ హరే క్రిష్ణ అధ్వర్యంలో రాధ గోవిందుడి శోభాయాత్రను పెద్ద ఎత్తును నిర్వహిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో విదేశీయులు, యాదవ సోదరులతో పాటు క్రిష్ణుడి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని. నగర వాసులు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేటి తరంలో అధ్యాత్మికతను భక్తిని పెంపొందించేందుకే ఓ వైపు టిటిడి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయాన్ని మరోవైపు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీక్రిష్ణుడి ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ ఆలయాల నిర్మాణాలు పూర్తైతే కరీంనగరం ఓ వైపు పర్యాటక కేంద్రంగా మరోవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,హరేరామ హరేకృష్ణ ప్రతినిధులు నరహరి స్వామి, బుర్ర మధుసూధన్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, రాజ భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల పాలిట మానవతావాది సీఎం కేసీఆర్.. మైనార్టీ సంక్షేమంలో దేశంలోనే అగ్రగామి తెలంగాణ

-70 ఏండ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధి.. సీఎం కేసీఆర్ 7ఏండ్లలో చేసి చూపించారు

-సీఎం కేసీఆర్.. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ కృషి వల్లనే లక్ష సబ్సిడీ లోన్లు, కుట్టుమిషన్లు, షాదిముబారక్, మైనార్టీ గురుకులాలు ముస్లిం సమాజం బీఆర్ఎస్ ను ఆదరించి, అండగా నిలబడి..గంగుల కమలాకర్ ను, వినోద్ కుమార్ లను గెలిపించాలి

ఎంఐఎం నగర అధ్యక్షుడు.. తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు

కరీంనగర్, అక్టోబర్ 5 :(నేటినిజం ప్రతినిధి) మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, దేశంలోనే అగ్రగామిగా ఉన్నాయని, ముస్లింల పాలిట గొప్ప మానవతావాది సీఎం కేసీఆర్ అని, అందుకే మూడోసారి సీఎంగా కెసిఆర్ ను చేయడానికి, బీఆర్ఎస్ పార్టీని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి అక్కున చేర్చుకొని, అండగా నిలవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనలతో, గులాం అహ్మద్ అలుపెరుగని కృషితో, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇస్ హాఖ్ చొరవతో కరీంనగర్ సిటీకి మంజూరైన 100 కుట్టు మిషన్లను, గురువారం ఎంఐఎం కార్యాలయం.. దారుస్సలాంలో నగర ముస్లిం మహిళలకు మెగా కుట్టుమిషన్ల పంపిణీ బృహత్తర కార్యక్రమం గులామ్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీల ఫ్రెండ్లీ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శాంతి నెలకొందని, తెలంగాణ సస్యశ్యామలమవుతుందన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని, అన్ని వర్గాలతో సమానంగా ముస్లింలకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ, ముస్లింలు తలెత్తుకొని జీవించేలా 100% సబ్సిడీతో మైనార్టీ బందు, లక్ష రూపాయల లోన్ అందించి, మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి జీవించేలా కుట్టు మిషన్లు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదన్నారు. తాను ఎంఐఎం పార్టీ తరఫున వివిధ రాష్ట్రాలకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లినప్పుడు ముస్లింల కోసం షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, లక్ష రూపాయల సబ్సిడీ లోన్, కుట్టు మిషన్ల పంపిణీ, ఉన్నత విద్య చదివే విద్యార్థులకు, విదేశీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, మైనారిటీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మైనార్టీ గురుకులాలు దేశంలో ఎక్కడా ఎక్కడ కనిపించలేదన్నారు. వీరిద్దరి కృషి ఫలితంగా ఏర్పాటు చేయబడ్డ మైనారిటీ గురుకులాల్లో రాబోయే పది సంవత్సరాల్లో పేద ముస్లిం పిల్లలు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా, సివిల్ సర్వీస్ లో అత్యున్నత స్థాయిలో నిలిచిపోయేలా ఉన్నతమైన స్థితిలో ఉద్యోగాలు సాధించి పటిష్టమైన స్థితికి వస్తారన్నారు.

దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని, సీఎం కేసీఆర్ గడచిన తొమ్మిది సంవత్సరాల్లో అద్భుతమైన ప్రగతిని అభివృద్ధి రూపంలో చేసి చూపించారన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇస్ హాఖ్ హయాంలో గ్రామీణ పేద ముస్లింలకు లక్ష రూపాయల సబ్సిడీ లోన్ పథకం, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరగడం అభినందనీయమన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు కరీంనగర్ లో గంగుల కమలాకర్ ను ఎమ్మెల్యే గా, వినోద్ కుమార్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే కాంగ్రెస్, బిజెపి మతతత్వ శక్తులు ఫాసిస్టు ధోరణితో ముస్లింలపై మూకదాడి చేస్తాయన్నారు. ఈ రెండు పార్టీలతో దేశం నాశనమవుతుందన్నారు. గుజరాత్ లో గోద్ర అల్లర్లు జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీని, నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఉంటే, నేడు బిజెపి అధికారంలోకి వచ్చేది కాదని, ఇలా దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉండేది కాదని, ఇందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అందుకే కాంగ్రెస్, బిజెపి లను తెలంగాణలో బొందపెట్టాలని కోరారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అభ్యర్థన మేరకు హైదరా బాదులో 125 ఎకరాల భూమిని స్మశాన వాటికల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అనంతరం రెండవ పనిగా కరీంనగర్లో ఈద్గా కోసం ఎనిమిది ఎకరాలు మినీ హజ్ హౌస్ నిర్మాణం కోసం రెండు ఎకరాలను కేటాయించిందని చెప్పారు. ఇందుకు చొరవ తీసుకున్న బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీకి, భూమిని కేటాయించిన సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ కు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ లకు, గులాం అహ్మద్ హుస్సేన్ ముస్లిం సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి, ప్రజాసమస్యలను పరిష్కరించే పార్టీ ఎంఐఎం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చి, విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ యం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రటరీలు ఆఫ్ ఈజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ కమరుద్దీన్ ఖాజా ఆతిఫ్ ఆతిన ఇబ్రహీం కార్పొరేటర్లు అఖిల్ ఫెరోజ్ షర్జుద్దీన్ జహీర బాను, గౌసియా బేగం, షాకీర అంజుమ్, ఇఫ్రా తహరిన్, కోఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, వివిధ డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, క్రియాశీలక నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

అశ్వరావుపేటలో దంపతుల ఆత్మహత్య

ఖమ్మం, అక్టోబర్ 5: (నేటినిజం ప్రతినిధి): దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇవాళ నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేట పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం అశ్వరావుపేట పట్టణంలోని మద్దిరావమ్మ గుడి సమీపంలో నివాసం ఉంటున్న ఎర్రం కృష్ణ (24), ఎర్రం రమ్య(20) లు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

బంధువులు ఇంటికి వచ్చేసరికి తలుపులు తీయకపోవటంతో తలుపులు పగలగొట్టి చూడగా ఇంట్లో ఇద్దరూ విగత జీవులుగా కనిపించారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రాలో ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ముందంజ- ఏటీఎంల్లో యూపీఐ ఉపయోగంతో విప్లవాత్మక మార్పులు

హైదరాబాద్, అక్టోబర్ 5: ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన ఏటీఎం నెట్వర్క్ ల్లో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ఉపయోగించి ఇంటర్‌ఆపరబుల్ కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రావల్ (ఐసీఎండబ్ల్యు) సేవను ప్రారంభించామని ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ గోవింద్ సింగ్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా అన్ని బ్యాంకులు తమ ఏటీఎంలలో ఇంటర్‌ఆపరబుల్ కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రావల్ ను అందించాలని కోరిందన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ ఆదేశాన్ని నెరవేర్చడంలో ముందుంన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏటీఎంల నుంచి సౌకర్యవంతంగా నగదు విత్‌డ్రా చేసుకునేందుకు యూపీఐలో యాక్టివ్‌గా ఉన్న బ్యాంక్ కస్టమర్లకు అధికారం ఇస్తుందన్నారు. ఫిజికల్ డెబిట్ కార్డ్ అవసరం లేకుండానే నగదు పొందవచ్చన్నారు. ఈ సంచలనాత్మక సేవ ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కస్టమర్లకు మాత్రమే కాకుండా బీమ్ ఉత్కర్ష్ బీమ్ యూపీఐ లేదా ఏదైనా ఇతర ఐసీసీడబ్ల్యు ప్రారంభించిన యూపీఐ అప్లికేషన్‌ను మొబైల్లో ఉపయోగించే ఇతర బ్యాంకుల కస్టమర్లకు కూడా దాని సౌలభ్యాన్ని విస్తరిస్తుందన్నారు. ఇది కస్టమర్ అనుభవాలను మెరుగుపరచడంలో మా నిబద్ధతకు తార్కాణమని తెలిపారు. ఇది గణనీయమైన అభివృద్ధిని సూచిస్తుందన్నారు. మొబైల్ ఫోన్‌లో యూపీఐ యాప్‌ని ఉపయోగించడం నుంచి ఏ కార్డులు అవసరం లేకుండా ఏటీఎంని యాక్సెస్ చేయడానికి మారుతోందని పేర్కొన్నారు. ఇది తరువాతి తరానికి ప్రతిరూపం అన్నారు. ఈజీగా మనీ డ్రా చేయడానికి ఐసీసీడబ్ల్యు సౌలభ్యాన్ని పరిచయం చేశామన్నారు. దీనితో అనేక ప్రయోజనాలు కలవన్నారు. స్కిమ్మింగ్, క్లోనింగ్, ఇతర కార్డ్ సంబంధిత మోసాల ఉండవన్నారు. ప్రతి లావాదేవీకి ఒక సింగిల్ యూజ్ డైనమిక్ క్యూఆర్ కోడ్‌ను రూపొందించడం వల్ల భద్రతను మెరుగుపరుస్తుందన్నారు. యూపీఐకి లింక్ చేసిన అకౌంట్ల నుంచి ఉపసంహరణలను ఐసీసీడబ్ల్యు అనుమతి ఉన్నందున నగదు కోసం కార్డ్‌లను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కేవైసీ పూర్తి చేసినా కానీ కార్డ్‌ని అందుకోని కస్టమర్‌లకు యాక్సెసిబిలిటీ ఉంటుందన్నారు. ఐసీసీడబ్ల్యు ఎలా ఉపయోగించాలి? 1. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏటీఎంని సందర్శించండి. 2. 'యూపీఐ నగదు ఉపసంహరణ'ను ఎంపిక చేసుకోవాలి 3. ఏటీఎం స్క్రీన్‌పై క్యూఆర్ కోడ్ డిస్‌ప్లేను ట్రిగ్గర్ చేస్తూ.. కావలసిన మొత్తాన్ని నమోదు చేయండి. 4. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయడానికి ఐసీసీడబ్ల్యు కోసం ప్రారంభించిన యూపీఐ యాప్‌ని ఉపయోగించండి. 5. మీ మొబైల్లో యూపీఐ పిన్‌తో లావాదేవీకి అధికారం ఇవ్వండి. 6. ఏటీఎం స్క్రీన్‌పై, 'నగదు కోసం ఇక్కడ నొక్కండి' నొక్కండి. 7. నగదు సజావుగా పంపిణీ అవుతుంది.ఒకే యూపీఐ ఐడీకి లింక్ చేసిన అధిక బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉన్న కస్టమర్ల కోసం ఐసీసీడబ్ల్యు ఫంక్షనాలిటీ డెబిట్ చేయడానికి కావలసిన ఖాతాను ఎంచుకోవడానికి సౌలభ్యాన్ని అందిస్తుంది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.